



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY







SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 349 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# అందరికీ ఆరోగ్య బీమా



## పేదలకు రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

- దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి రూ.2.5 లక్షల వరకు వైద్య బీమా
- ఆసుపత్రిలో చేరిన ఆరు గంటల్లోపు ఉచిత వైద్యానికి అనుమతి
- 15 రోజుల్లోగా ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపు
- నూతన ఆరోగ్య విధానానికి మంత్రిమండలి ఆమోదం
- అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు అంగీకారం
- పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం
- రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలు


**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలోని పేదలకు రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించే సరికొత్త ఆరోగ్య విధానం రూపకల్పనకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి బీమా కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించేందుకు వీలుగా వైద్య ఆరోగ్యశాఖ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన – ఎన్టీఆర్ వైద్య సేవ కింద హైబ్రిడ్ విధానంలో కొత్త ఆరోగ్య విధానం రూపొందిస్తారు. రాష్ట్రంలోని 5 కోట్లమందికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా 2లో

## ఫేక్‌లపై ఉక్కుపాదం

- తప్పుడు ప్రచారాలపై ఉదాసీనత వద్దు.. సోషల్ మీడియా కట్టడికి చట్టం
- విధివిధానాల కోసం ఉపసంఘం.. తప్పుడు విమర్శలు చేస్తే కఠినచర్యలు
- కూటమి నేతలను ఎవరు విమర్శించినా కలిసికట్టుగా స్పందించండి
- క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

2లో



## దేశ ప్రజల దుర్భర జీవితానికి కాంగ్రెస్సే కారణం

- చిన్నారుల చాక్లెట్లపైనా భారీగా పన్ను వేశారు
- కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం
- జీఎస్టీ స్లాబ్ సంస్కరణలతో అందరికి ప్రయోజనం
- దేశ చరిత్రలో ఇదో మైలురాయి
- జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది
- నిత్యవసర వస్తువులు తగ్గుతాయి

5



## అయోధ్య రామాలయానికి హైటెక్ భద్రత!

- హైటెక్ భద్రతా పరికరాల ఆవశ్యకతను వివరిస్తూ రూపొందించిన ప్రతిపాదనలు ఖరారు
- ఆలయ నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నందున.. భద్రతకు సంబంధించి కొత్త సమస్యలు
- చాలాకాలంగా ఉగ్రవాదుల టార్గెటెడ్ లిస్టులో రామజన్మభూమి

5

## లబ్ధిని వినియోగదారులకు అందించండి

- దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే అతిపెద్ద పన్ను సంస్కరణ
- 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ఈ సంస్కరణలు కీలక పాత్ర
- జీఎస్టీ తగ్గింపుపై కేంద్ర మంత్రి పీయూష్

5



# కౌంట్ డౌన్

## జీఎస్టీ కొత్త పన్ను రేట్లు అమల్లోకి వచ్చే 22వ తేదీపై అందరి దృష్టి




- టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లపై రూ.1,500 నుంచి 45 వేల వరకు తగ్గే చాన్స్
- 13 శాతం వరకు తగ్గనున్న ఐస్‌క్రీమ్‌ల ధరలు
- ద్విచక్ర వాహనాలపై 25 వేల వరకు మిగులు
- జిమ్‌లు, సెలూన్లపై పన్ను 5 శాతానికి తగ్గింపు
- రూ.100లోపు సినిమా టికెట్లపై తగ్గిన పన్ను
- స్విగ్గీ, జొమాటో ఫుడ్ డెలివరీ కాస్త భారం
- ఐపీఎల్ టికెట్లపై 40 శాతం పన్ను మోత
- బిజినెస్, ఫస్ట్ క్లాస్ టికెట్లు మరింత ప్రియం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

జీఎస్టీ శ్లాబుల కుదింపు, చాలా రకాల వస్తువుల పన్నుల్లో మార్పుతో లబ్ధి ఎంత? పన్ను తగ్గిన వస్తువుల ధరలు నేరుగా అంత శాతం తగ్గుతాయా? ఇతర అంశాల ప్రభావం ఏమైనా ఉంటుందా? ఏయే వస్తువుల రేట్లు ఎంత వరకు తగ్గుతాయి? టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ వంటివాటి నుంచి కార్లు, బైకుల దాకా ఏది కొంటే ఎంత ఆదా అవుతుంది? ఎవరెవరికి, ఎలాంటి ప్రయోజనం ఉంటుంది?.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే చర్చ.. కొత్త పన్ను రేట్లు అమల్లోకి వచ్చే సెప్టెంబరు 22 పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. కొత్తగా కార్లు, ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ గృహోపకరణాలు కొనుగోలు చేయాలని భావించే వారంతా ఇప్పుడు కొనేకంటే.. 22వ తేదీ తర్వాత కొంటే - మిగతా 5లో

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి



- కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ భేటీ
- రామచంద్రయాదవ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి కుమారస్వామి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల తరుపున బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ పోరాటానికి సన్నద్ధమయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు తొలి అడుగు వేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, - మిగతా 2లో

# స్థానికానికి చిక్కులు

- బీసీ కులగణన జరిపాకే ఎన్నికలు
- షెడ్యూల్ ప్రకారం జనవరి నాటికి నిక సంస్థలకు ఎన్నికలు జరగాలి
- అప్పటికి కులగణన ప్రక్రియ పూర్తయ్యేనా?
- స్థానికంలో 34% రిజర్వేషన్ అమలుకు టమి ఇచ్చిన హామీ కూడా అప్పుడే సాధ్యం!




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు శంఖారావం మోగిందోలేదో, అంతలోనే చిక్కులు మొదలయ్యాయి. ఎన్నికలకు ముందే బీసీ కులగణన పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వాన్ని కోరడంతో, షెడ్యూల్ లోపు మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమేనా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. అదే మాట మీద చంద్రబాబు ప్రభుత్వం నిలబడింది. అయితే, ఈదిశగా చేపట్టాల్సిన తదుపరి కార్యక్రమాలు ఇంకా ప్రారంభం - మిగతా 2లో




## మోదీ బ్రహ్మాస్త్రం జీఎస్టీ

- ప్రతిపక్షాలను ఆత్మరక్షణలోకి నెట్టిన నిర్ణయం
- బిహార్ సహా త్వరలో జరిగే ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి
- రాజకీయ విశ్లేషకుల అంచనా

వివరాలు 5లో..

## ఏసీబీ విచారణ.. సంజయ్ సహాయ నిరాకరణ

- నిధుల దుర్వినియోగంతో సంబంధం లేదని సమాధానాలు
- తెలియదు, గుర్తులేదంటూ తప్పించుకునే ధోరణి
- మరోసారి కస్టడీకి కోరుతూ ఏసీబీ పిటిషన్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన సదస్సుల నిర్వహణ పేరిట నిధుల దుర్వినియోగం, అవినీతికి పాల్పడ్డారంటూ నమోదైన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ ఏసీబీ విచారణకు ఏ మాత్రం సహకరించలేదు. మూడు రోజుల కస్టడీలో ఆయన్ను 150 ప్రశ్నలడిగినా.. తనకు సంబంధం లేదని, తెలియదని, గుర్తులేదని జవాబులిచ్చినట్లు సమాచారం. క్షేత్రస్థాయి అధికారులు అన్నీ పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాతే నిర్ణయాలన్నీ జరిగాయని చెప్పినట్లు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కట్టబెట్టటం, బిల్లుల చెల్లింపు కోసం అధికారులపై ఒత్తిడి తీసుకురావటం తదితర అంశాలకు సంబంధించి ఏసీబీ అధికారులు కొన్ని పత్రాలు, ఆధారాలు చూపి ప్రశ్నించగా.. - మిగతా 2లో

## అపర్ణ పైడిభీమవరం కేంద్రానికి ఈయుజీఎంపీ సర్టిఫికేషన్

విజయవాడ



యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్ (ఏపీఐలు), అడ్వాన్స్డ్ డ్రగ్ ఇంటర్మీడియట్స్ కు సంబంధించి ప్రముఖ తయారీ సంస్థ అయిన అపర్ణ ఫార్మాస్యూటికల్స్, తమ వృద్ధి ప్రయాణంలో రెండు ముఖ్యమైన మైలురాళ్లను చేరుకున్నట్లు వెల్లడించింది. వీటిలో ఒకటి ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరంలో ఉన్న కంపెనీ తయారీ కేంద్రం, అపర్ణ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూరోపియన్ యూనియన్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ (ఈయుజిఎంపి) సైట్ ఆమోదాన్ని పొందడం కాగా, మరొకటి భారతదేశంలో మొట్టమొదటి వ్యవస్థీకృత లైఫ్ సైన్సెస్ క్లస్టర్ అయిన హైదరాబాద్లోని జీనోమ్ వ్యాలీలో 7,300 చదరపు అడుగుల విస్తీర్ణంలో తమ అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రమైన అపర్ణ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ను ప్రారంభించడం. ఈ పురోగతులు ఔషధ తయారీ, పరిశోధనలో నాణ్యత, ప్రమాణాలను అనుసరించటం, ఆవిష్కరణల పట్ల అపర్ణ నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి. ఈయుజిఎంపి క్లియరెన్స్ పొందడంతో పాటు, క్లోపిడోగ్రెల్ హైడ్రోజన్ సల్ఫేట్ కోసం దాని మొదటి కూడా అపర్ణ సర్టిఫికేట్ ఆఫ్ సూటిబిలిటీ (సిఈపి)ని ఫార్మాస్యూటికల్స్ పొందింది. ఈయుజిఎంపి సర్టిఫికేషన్ ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. యూరోపియన్ మార్కెట్లకు అధిక నాణ్యత గల మందులను సరఫరా చేయడం ద్వారా కంపెనీ తమ ప్రపంచ కార్యకలాపాలను మరింత విస్తరించడానికి వీలు కల్పిస్తుంది. పైడిభీమవరం కేంద్రం, గత సంవత్సరం ప్రారంభంలో యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ఎఫ్ డిఏ) నుండి అనుమతులు పొందింది. డబ్ల్యుహెచి – జిఎంపి, సిడిఎస్సిఓ నుండి సర్టిఫికేషన్లతో పాటు, తాజాగా ఈయుజిఎంపి గుర్తింపుతో, ఈ కేంద్రం ఇప్పుడు బహుళ అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలను అందుకున్నట్లు అయింది. విశ్వసనీయ ప్రపంచ ఆరోగ్య సంరక్షణ భాగస్వామిగా అపర్ణ ఫార్మాస్యూటికల్స్ తన స్థానాన్ని బలోపేతం చేసుకుందని అపర్ణ ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి పేర్కొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి

-మొదటిపేజీ తరువాయి

కార్మికుల మనోవేదనను వినతిపత్రం రూపంలో కుమారస్వామికి అందజేశారు. రామచంద్రయాదవ్ చేసిన విజ్ఞప్తికి మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న తాజా పరిణామాలతో పాటు ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై వివరాలు కావాలని ఆయన వెంటనే అధికారులను ఆదేశించారు.

## అందరికీ ఆరోగ్య బీమా



-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు ఆర్డినెన్సు తీసుకువచ్చేందుకు, పీపీపీ పద్ధతిలో కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. పలు ఆర్డినెన్సులను బిల్లులు రూపంలో వచ్చే శాసనసభ సమావేశాల ముందుంచేందుకు ఆమోదం తెలియజేసింది. అనేక సంస్థలు పెట్టుబడులు పెట్టేలా భూముల కేటాయింపులకు క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు.

పేదలకు బీమా ద్వారా రూ.2.50 లక్షల వరకు, రూ.2.50 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఎన్టీఆర్ ఆరోగ్య సేవా ట్రస్టు ద్వారా వైద్య సేవలు అందిస్తారు. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి రూ.2.5 లక్షల వరకు వైద్య బీమా వర్తిస్తుంది. వర్కింగ్ జర్నలిస్టులను కూడా ఈ పథకంలోకి తీసుకువస్తారు. రాష్ట్రంలో 5 కోట్ల మందికి నాణ్యమైన వైద్య సేవలు అందేందుకు నూతన ఆరోగ్య విధానం తోడ్పడుతుంది.

ఉద్యోగుల వైద్య పథకం పరిధిలోకి వచ్చే వారికి తప్ప మిగిలిన అందరికీ ఈ పథకం వర్తిస్తుంది.

రూ.2.5 లక్షల బీమా సొమ్ము మినహా మిగిలింది బీమా కంపెనీయే తొలుత చెల్లిస్తుంది. ప్రభుత్వం రీయింబర్సు చేస్తుంది.

3,257 రకాల వైద్య సేవలకు ఈ పథకం వర్తింపజేస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 324 రకాల వైద్య సేవలకు వర్తింపు.

జబ్బుపడిన వారు ఆసుపత్రిలో చేరిన ఆరు గంటల్లోపు ఉచిత వైద్యానికి అనుమతి ఇస్తారు. 15 రోజుల్లోగా ఆసుపత్రులకు బిల్లులు చెల్లిస్తారు. ప్రతి పేషెంట్కు క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరుపై పర్యవేక్షిస్తారు. ఇందుకు ఎన్టీఆర్ ఆరోగ్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేస్తారు. ఏవైనా అక్రమాలు జరిగితే ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వ యాంటీ ఫ్రాడ్ ప్రోగ్రాం కింద చర్యలు తీసుకుంటారు.


**2027-28 నుంచి కొత్త వైద్య కళాశాలల్లో ప్రవేశాలు**

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల నిర్మాణం, అభివృద్ధికి ఆమోదం. తొలిదశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందులలో ప్రతిపాదనలకు, రాయితీ ఒప్పందాలకు ఆమోదం. పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలలో రెండోదశలో అభివృద్ధి. 2027–28 విద్యాసంవత్సరం నుంచి ఈ కళాశాలల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించేలా నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయం.

**జరిమానా కడితే క్రమబద్ధీకరణ**

రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన అక్రమ కట్టడాలు, అదనపు అంతస్తులను, నిబంధనల ఉల్లంఘనలను జరిమానా విధించి క్రమబద్ధీకరించేందుకు వీలుగా ముసాయిదా ఆర్డినెన్సుకు మంత్రిమండలి ఆమోదం తెలియజేసింది. సీఆర్డీయే పరిధిలో రాజధాని నిర్మాణ ప్రాంతం మినహా రాష్ట్రంలోని అన్ని అర్బన్ ప్రాంతాలు, పట్టణాభివృద్ధి అథారిటీల ప్రాంతాల్లో ఇందుకు అవకాశం కల్పించేలా చట్ట సవరణ చేసేందుకు అవసరమైన ముసాయిదా ఆర్డినెన్సుకు ఆమోదం. దీని వల్ల 2025 ఆగస్టు 31 నాటికి ఉన్న అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు వీలుపడుతుంది. రాష్ట్రంలో చేసిన సర్వే ప్రకారం 59,375 అక్రమ నిర్మాణాలు, 10,212 అదనపు అంతస్తులు, 49,936 కట్టడాల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించారు. రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి విలేకరులకు వెల్లడించారు.

# ఢిల్లీలో మార్మోగిన రైల్వే కార్మికుల గళం






న్యూఢిల్లీ

నగరంలోని కర్నైల్ సింగ్ స్టేడియం రైల్వే ఉద్యోగుల నినాదాలు, చప్పట్లతో మార్మోగుతోంది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్, ఉత్తర రైల్వే మజ్దూర్ యూనియన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 31వ జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుండి దాదాపు 15 వేల మంది రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా.. రైల్వే ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, అవుట్సోర్సింగ్పై నిషేధం, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ, కొత్త పెన్షన్ పథకం రద్దు, ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకం, మహిళా ఉద్యోగుల భద్రత, సౌకర్యాల పెంపు, గ్రూప్ 'డి' ఉద్యోగులను గ్రూప్ 'సి'కి పదోన్నతి, ఆరోగ్య సేవల బలోపేతం, ఉత్పత్తి యూనిట్ల కోసం డిమాండ్ చేస్తూ.. రైల్వే ఆసుపత్రుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు నినదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి డా. ఎం. రాఘవయ్య, ఎన్ఎఫ్ఐఆర్ అధ్యక్షుడు గుమాన్ సింగ్, యుఆర్ఎంయు ప్రధాన కార్యదర్శి బి.సి. శర్మ, స్టేడియం ఇంచార్జి సాక్షి మాలిక్ తదితరులు ప్రసంగించారు.

# ఫేక్లపై ఉక్కుపాదం

అమరావతి

'ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యం ఉండాలి. ప్రభుత్వంపై కానీ.. పాలకులపై కానీ విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి. అలాకాకుండా ప్రభుత్వంపై ద్వేషంతో విమర్శలు చేస్తే వాటిని ఎట్టి పరిసితుల్లోను ఉపేక్షించకూడదు. అలా తప్పుడు ప్రచారాలు.. తప్పుడు పోస్టులు పెట్టే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలి."

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు.. పోస్టుల నివారణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. చట్టం విధివిధానాల రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తూ క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత ఉపసంఘంలో సభ్యులుగా ఉంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వంపైన, కూటమి నేతలపైన సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కొత్త చట్టం రూపకల్పనపై ఉపసంఘం దృష్టి సారిస్తుందని సీఎం పేర్కొన్నారు. భావప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శ్రుతి మించకూడదన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరిచేవారికి ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం తీసుకురావాలని పలువురు మంత్రులు సూచించారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సామాజికమాధ్యమాల కట్టడికి న్యూజిలాండ్లో బలమైన చట్టాలు ఉన్నాయని, సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు కూడా ఇచ్చిందని, వీటన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మనోహర్ సూచించారు. తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి దెబ్బ: కుప్పానికి కృష్ణా జలాలు అందిస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు నీళ్లే రావడం లేదంటూ ఫేక్ పోస్టులతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, యూరియాపైనా అలాంటి తప్పుడు ప్రచారాలే చేసి, రైతులను తప్పుదారి పట్టిస్తూ వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోయారని సీఎం అభిప్రాయపడ్డారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి డ్యామేజి జరగకముందే మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాల్సిన అవసరం ఉందని, వారే చొరవ తీసుకుని ఎక్కడైనా సమస్య ఉంటే పరిష్కరించాలని సూచించారు. సుగాలిప్రీతి తల్లి ఆరోపణలపై సీఎం స్పందిస్తూ... సుగాలి ప్రీతి కుటుంబం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ.. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా నిలిచినందుకు చివరికి రాజకీయంగా తననే లక్ష్యంగా చేసుకుంటున్నారని, స్వార్థరాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ ఈ రోజే లేఖ పంపాలని సీఎస్ను సీఎం ఆదేశించారు. డీఆర్సీ సమావేశాల నిర్వహణపై ఇన్చార్జి మంత్రులకు, కలెక్టర్లకు మధ్య సమన్వయం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రం లో ఎక్కడైనా పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకొస్తే, వారిని ప్రోత్సహించాలని, భూసమీకరణ కింద భూములు తీసుకుని, రైతులను పరిశ్రమల్లో భాగస్వాములను చేసే విషయాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఇకపై అనధికార కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి శాటిలైట్ ఇమేజ్లను తీసుకుని ఎక్కడ అనధికార కట్టడాలు ఉన్నాయో గుర్తించి వెంటనే తొలగించాలని.. అక్రమనిర్మాణాల క్రమబద్ధీకరణపై చర్చ సందర్భంగా సీఎం కోరారు.

**కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు**

జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్రానికి అభినందలు తెలుపుతూ కేబినెట్ తీర్మానం చేసింది. ఈ సంస్కరణలు దేశ ఆర్థికవ్యవస్థను వేగంగా ముందుకు వెళ్లేలా చేస్తాయని, భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం వ్యాఖ్యానించారు.

**కలిసి గట్టిగా తిప్పికొట్టాలి..**

కూటమిపై ఎలాంటి విమర్శలు వచ్చినా అందరు కలిసి గట్టిగా తిప్పికొట్టాలని సీఎం సూచించారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందని, కానీ అలా చేయలేకపోయామని సీఎం అభిప్రాయపడ్డారు. సుగాలి ప్రీతి తల్లి పవన్ కల్యాణ్పై విమర్శలు చేసినప్పుడు కూడా అందరం స్పందిస్తే బాగుండేదని అన్నారు. 'అందరం కలిసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలి అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. మనందరం ఎన్డీయే భాగస్వాములమనే విషయాన్ని విస్మరించొద్దు.' అని మంత్రివర్గ సహచరులకు చంద్రబాబు సూచించారు.

**కార్యకర్తల కోసం ప్రత్యేక గ్రీవెన్స్**

మంత్రులతో లోకేశ్ అల్పాహార భేటీ

మంత్రివర్గ సమావేశానికి ముందు మంత్రులతో నారా లోకేశ్ అల్పాహార భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ అంశం చర్చకు వచ్చింది. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పైచిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని, జగన్ ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని మంత్రులు వ్యాఖ్యానించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని పలువురు మంత్రులు సూచించారు. ఇన్చార్జి మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేశ్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశాలు నిర్వహించాలని, కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్చార్జి మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. యూరియా విషయంలో రైతుల ముసుగులో వైసీపీ చేసే కుతంత్రాలను దీటుగా తిప్పికొట్టాలన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి ముందు ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా పలకరించారు. కూటమి తరఫున ఈనెల 10న అనంతపురంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభ నిర్వహణపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. శుక్రవారం ఢిల్లీలో ప్రధానిని కలుస్తున్న నేపథ్యంలో ఆ వివరాలను పవన్తో లోకేశ్ పంచుకున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

**ఇకపై గిరిజనులకూ పెద్ద సిలిండర్లు.. దీపం-2 కింద అదనపు లబ్ధి**

రాష్ట్రంలోని గిరిజనులకు లబ్ధి చేకూర్చేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రస్తుతం 5 కిలోల గ్యాస్ కనెక్షన్లు (చిన్న సిలిండర్లు) ఉన్న కుటుంబాలకు ఇక నుంచి 14.2 కిలోల ఎల్పీజీ కనెక్షన్లు అందించనుంది. 'దీపం–2' పథకం కింద అర్హులైన గిరిజనులందరికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసేందుకు పౌరసరఫరాలశాఖ చేసిన ప్రతిపాదనకు గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. దీంతో 16 జిల్లాల్లోని 23,912 గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వంపై ఏడాదికి రూ.5.5 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్థానికానికి చిక్కులు

-మొదటిపేజీ తరువాయి

కాలేదు. మరో వైపు వచ్చే మార్చిలోగా పదవీకాలం ముగిసే మున్సిపాలిటీ స్థానిక సంస్థలకు 3నెలల ముందే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి బుధవారం లేఖరాసింది. దీనికి సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరింది. ఇదే లేఖలో బీసీ కులగణన ప్రస్తావన తెచ్చింది. ఈ పరిస్థితుల్లో.. గడువులోగా బీసీ కులగణన పూర్తి చేసి, షెడ్యూల్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం ఎంతవరకు సాధ్యమనే ప్రశ్న ప్రభుత్వ వర్గాల్లోనే వ్యక్తం అవుతోంది. బీసీ కులగణన ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ను ఏర్పాటు చేసి ట్రిపుల్ టెస్ట్ ఫార్మాలిటీ నోటిఫై చేయాలని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసింది. తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక ఎన్నికలకు సన్నద్ధమవడం గమనార్హం.

**ట్రిపుల్ టెస్ట్ ఫార్మాలిటీ ప్రకారం...**

సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి.. బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అమలు చేయాలంటే ముందుగా కమిషన్ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ కమిషన్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీసీ కులగణన చేసి బీసీలకు ఏయే నియోజకవర్గంలో, ఏ మండలంలో, ఏ పంచాయతీలో ఏ మేరకు రిజర్వేషన్లు కేటాయించాలన్న విషయంపై నివేదిక రూపొందించాలి. మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు 50శాతం మించకూడదు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడంలో భాగంగా గత ప్రభుత్వం హయాంలోని బీసీ కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ శంకరనారాయణకు ట్రిపుల్ టెస్ట్ ఫార్మాలిటీ అమలు బాధ్యత అప్పగించారు. దీనికోసం ఆయన పదవీకాలం మరో మూడేళ్లు పెంచుతూ 2022 సెప్టెంబరు 20న ఆదేశాలిచ్చారు. ఆయనకు సహాయంగా మరో ముగ్గురు సభ్యులను నియమించారు. అప్పట్లో కొంతకాలం బీసీ కులగణనకు సంబంధించి కసరత్తు జరిగింది. అయితే, అప్పటి వైసీపీ ప్రభుత్వం బీసీ కమిషన్కు సహకరించలేదు. అవసరమైన డేటాను కమిషన్కు ఇవ్వకపోవడంతో ఈ ప్రక్రియ ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కాగా, 34శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించి తీరుతామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. దానిప్రకారం మొత్తం రిజర్వేషన్లు 60శాతానికి చేరుకుంటాయి. ఇది ట్రిపుల్ టెస్ట్ ఫార్మాలిటీని అతిక్రమించినట్లవుతుంది. అప్పుడు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహణకు సానుకూలత వ్యక్తం చేస్తుందా...అనే ప్రశ్న తలెత్తుతోంది. గత వైసీపీ ప్రభుత్వం 24 శాతం బీసీలకు అమలు చేసి చేతులు దులుపుతుంది. పైగా అప్పట్లో ట్రిపుల్ టెస్ట్ ఫార్మాలిటీ నిబంధనలపై ఎవ్వరూ కోర్టుకెళ్లకపోవడంతో ఎన్నికలు అడ్డంకులు లేకుండా జరిగాయి.

## ఏసీబీ విచారణ.. సంజయ్ సహాయ నిరాకరణ

-మొదటిపేజీ తరువాయి

మౌనం వహించినట్లు సమాచారం. సంజయ్ మూడు రోజుల కస్టడీ గురువారంతో ముగిసింది. సరైన జవాబులివ్వకపోవడంతో.. మరోసారి ఆయన్ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ వేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం వివరాలివి.

**తప్పుడు నివేదికల ఆధారంగా బిల్లులు ఎలా చెల్లిస్తారు?**

అగ్ని– ఎన్వోసీ వెబ్సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి 50 శాతం పనులు పూర్తి చేసినట్లు సౌత్రికా టెక్నాలజీస్ సమర్పించిన తప్పుడు నివేదిక ఆధారంగా ఎలా బిల్లులు చెల్లించారని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అవన్నీ క్షేత్రస్థాయి అధికారులే పరిశీలిస్తారని, తన ప్రమేయమేమీ లేదని సంజయ్ సమాధానమిచ్చినట్లు తెలిసింది. సంబంధిత విభాగాధిపతిగా మీకు బాధ్యత లేదా అని ప్రశ్నించగా.. దాటవేత ధోరణిలో మాట్లాడినట్లు సమాచారం.

'ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల్ని సీఐడీ ప్రాంతీయ కార్యాలయాల్లోనే నిర్వహించారు. కానీ అందుకు క్రిత్వ్యాప్ సంస్థకు బిల్లులు చెల్లించాలని ఎందుకు ఒత్తిడి తెచ్చారు' అని అడగ్గా నిబంధనల ప్రకారమే బిల్లులు చెల్లించామంటూ బుకాయించేందుకు యత్నించారు.

ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన సదస్సుల నిర్వహణ కోసం ఆఘమేఘాలపై స్వల్పకాలిక టెండర్లు పిలవాల్సిన అవసరం ఏమొచ్చింది? టెండర్ల ప్రక్రియను ఎందుకు మానిపులేట్ చేశారని అడగ్గా.. మౌనం వహించినట్లు సమాచారం.

ఆరోగ్యం సరిగా లేదు: సంజయ్

కస్టడీ ముగిసిన అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్ను విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. రెండేళ్ల కిందట తనకు బైపాస్ సర్జరీ జరిగిందని.. ఇప్పుడు ఆరోగ్యం సరిగా లేదని, బీపీలో హెచ్చుతగ్గులున్నాయని ఆయన న్యాయాధికారికి చెప్పారు. విజయవాడ, గుంటూరుల్లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స కోసం అనుమతించాలని విన్నవించారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025



# జీఎస్టీ సంస్కరణలు శుభపరిణామం

-రాష్ట్రానికి యూరియా కేటాయింపు అభినందనీయం

-రాహుల్, జగన్ వి ఆకతాయి చేష్టలు

- సారధ్యం యాత్ర విజయవంతం

-జిల్లా బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** దాదాపు 48 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి భారమైనప్పటికీ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ లో సంస్కరణలు తీసుకు రావడం అభినందనీయమ ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గతంలో నాలుగు స్లాబులు ఉంటె ఇప్పుడు రెండు స్లాబులకు కుదించారన్నారు. స్థానిక క్వారీ ఏరియాలోని జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ చేపట్టిన సారథ్యం యాత్రను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.బీమా,ఆహార పదార్థాలు,ఆరోగ్య సంరక్షణ,మందులు,విద్యా సామాగ్రి,బీమా,రక్షణ లపై, జిస్టి తొలగించడం శుభపరిణామమని తెలిపారు. నిత్యావసర



వస్తువులపై జీఎస్టీ 5శాతానికి తగ్గించారని ఆయన గుర్తుచేసారు. అలాగే పలు వస్తువులపై జీఎస్టీ తగ్గించారని ఆయన ప్రస్తావించారు. ఇందుకు ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జీఎస్టీ మండలికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వం అంటే వ్యాపార సంస్థ కాదని, ప్రజల శ్రేయస్సుకోసం పాటుపడే వ్యవస్త అని భావించి సేవ అనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. యూరియా కొరత గుర్తించి రాష్ట్రానికి 53వేల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఇందులో 10వేల టన్నులు ఇప్పుడు పంపించగా, మరో 38వేల తన్నులు కూడా రాబోతున్నాయని మిగిలినవి కూడా నెలాఖరుకు వస్తాయని ఆయన చెప్పారు.అయితే వైసిపి వాళ్ళు యూరియా విషయంలో చేసిన దుర్మార్గం దారుణమన్నారు. అక్కడ రాహుల్, ఇక్కడ జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆకతాయిల మాదిరిగా ఉందని ఆయన విమర్శించారు. పులివెందుల వచ్చిన జగన్మోహన్ రెడ్డిని కలవాలంటే కార్యకర్తలకు విఐపి పాస్ లు ఉండాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేసారు. ఇక మోదీ తల్లి గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దారుణమన్నారు. మరణించిన వారి గురించి ఇలా మాట్లాడ్డం శోచనీయమన్నారు. సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, పార్టీ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి,అడబాల రామకృష్ణ,యానాపు యేసు, క్షత్రియ బాల సుబ్రహ్మణ్యం సింగ్,వీరా వీరాంజనేయులు,సూర్య కిరణ్, మోదీ సత్తిబాబు, మద్దిపాటి రజిని, కమలేష్ జైన్,పై బోయిన సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# భవన్ నిర్మాణ కార్మికులకు పెన్షన్ పథకం అమలు చేయాలి

చంద్రబాబు కార్మికుల సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేస్తున్నారు.

కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికులకు న్యాయం చేయాలి

ఈనెల 10వ తేదీన సాయంత్రం అంబేద్కర్ విగ్రహానికి వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన

భవనభవన్రాణ రంగంలో క్లెయిమ్స్ ఎందుకు ఆగాయి

చెస్ పేరుతో వసులు చేసిన సొమ్మును కార్మికులకు చెందాలి

మెప్మా లోన్స్ ఇవ్వలేదు.. అధికారులకు పిర్యాదు చేసాము గానీ ఫలితం శూన్యం : బొజ్జా రామకృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక విక్రమ మహల్ నందు సమావేశం . నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ కార్మిక కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ పథకం ఆరో బ్యాచి 20 మందికి చేయించాము, సంబంధించి పత్రాలు విడుదల చేయడమైనది అనంతరం భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ బోర్డు నుండి సంక్షేమ ఫలాలు విడుదల చేయాలని,ఈరాష్ట్రంలో కార్మికుల పేరు చెప్పి చెస్ విధానంలో పనిచేసే ప్రతి బిల్డింగుల్లో కార్మికశాఖ డిపార్ట్మెంట్ నుండి లక్షలాది రూపాయలు కట్టించుకుంటున్నారు కానీ ఉపయోగకారంగా లేదు, ఈ శ్రమ కార్డు కార్మికులకు ఉపయోగ పడేలేని పరిస్థితి గా ఉంది, 2022 వరకు క్లెయిమ్స్ ఇచ్చి ఉన్నారు, 2025 వరకు పొంది ఉన్నారు కానీ వారికి ఏ విధమైన బెనిఫిట్ లేదు,కార్మికులకు మగవాళ్ళకు డ్వాక్రా గ్రూపు మెప్మ ద్వారా యూనియన్ జనవరిలో లాంచ్ చేశారు, అప్పటినుంచి నేటి వరకు వ్యక్తి దగ్గర 200 రూపాయలు బ్యాంకులో కడుతున్నారు గానీ క్లారిటీ లేదు.. ఈ విషయంపై నగర పాలకు సంస్థ కమిషనర్ కు కూడా వినతిపత్రం అందించాము, అలాగే కార్మికుల పట్ల ముఖ్యమంత్రి, కార్మిక శాఖ మంత్రి సుభాష్ గాని కార్మికులకు ఎటువంటి సంక్షేమం చేయని కారణంగా ప్రభుత్వనికి అర్ధాయ్యేలాగ కార్మికులందరూ కలిపి ఈనెల 10వ తేదీన సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ కార్యక్రమం చేయబడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం వి జి వి ప్రసాద్, సలహాదారులు బోరా వెంకట గోపాలకృష్ణారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగ ఆచార్యులు, జాయింట్ సెక్రెటరీ గోవద కొండబాబు, కోశాధికారి సుదర్శన్, షణ్ముఖం, సారవకోట లక్ష్మణరావు, యూనియన్ ఆర్గనైజర్స్ చల్ల వరప్రసాద్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, కమిటీ మెంబర్లు ఎడ్ల శేఖర్, జెనిపి పూర్ణచంద్రరావు, బల్ల హేమంత్, నిమ్మలపూడి రవివర్మ, వెంకట గంగా చందు, విజయ భాస్కర్, ఎలక్ట్రికల్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బీసీ జెండాలు ఎగరాలి

- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- చట్టసభల్లో ఓబీసీ మహిళా సబ్ కోటా అమలు చేయాలి
- ఎన్నికల వరకే పార్టీలు.. తర్వాత బీసీలంతా కలిసి పని చేయాలి
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్రంలో జిల్లా, నియోజకవర్గాల కమిటీల తో పాటు మండల కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన బీసీ సంక్షేమ సంఘం జెండాలు ఎగరేలా నిర్మాణ పటిష్టతకు విస్తృతికి కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరం పిలుపునిచ్చారు ఈరోజు స్థానిక సమావేశంలో నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల ఉత్తరాంధ్ర లోని ఆరు జిల్లాల్లో పర్యటించి బీసీ నాయకుల,ప్రజల సమస్య లను తెలుసుకుని కలెక్టర్,ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యేలను కలిసి వాటి పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. గతనెల 30 వ తేదీన విశాఖపట్నంలో ఓబీసీ మహిళా సబ్ కోటా బిల్లు కోసం 250 మంది మహిళలతో ఒక రోజు దీక్ష చేపట్టి రాష్ట్ర, దేశ ప్రజల దృష్టికి తీసుకు వెళ్లి విజయం సాధించామని ఆయన సగర్వంగా ప్రకటించారు.బీసీ కులాల ప్రజల అవసరాలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ బీసీల ప్రయోజనాలను హక్కులను సాధించేందుకు కృషి చేస్తున్నామని,గతంలో వైసీపీ పాలనలోను, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోను అదే విధంగా వ్యవహరిస్తున్నా మని కేశన శంకరరావు చెప్పారు.అంత మాత్రం చేత ప్రభుత్వాలతో అంటకాగినట్లు కాదని బీసీల ప్రయోజనాల విషయంలో తేడా వస్తే ప్రభుత్వం మెడలు వంచి అయినా పని చేయించు కుంటామని ఆయన స్పష్టం చేశారు.గల్లీ నుండి ఢిల్లి వరకు బీసీల హక్కుల సాధనకు రాజ్యాంగబద్ధ రక్షణల



కోసం పని చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థుల వసతి గృహాల సమస్యల నుండి, జాతీయస్థాయిలో కుల గణన చేయాలనే వరకు అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నెన్నో విజయాలను ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం సాదించిందన్నారు. ఇంకా కేంద్ర స్థాయిలో ఆ పరిస్కృతంగా ఉన్న చట్టసభలలో రిజర్వేషన్ల కోసం, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కోసం, ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ కోసం, ఓ బి సీ సబ్ ప్లాన్ తో ప్రత్యేక బడ్జెట్ కోసం, జాతీయ స్థాయిలో దేశంలోని అన్ని ఓబీసీ సంఘాలతో కలిసి ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాల మేరకు బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కోసం, చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు,స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ల అమలు కోసం సంఘటితంగా ఉద్యమిద్దామని ఆయన కోరారు..గత వైసీపీ ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల శాతాన్ని తగ్గించడంవల్ల స్థానిక సంస్థల్లో 16 వేల పదవులను బీసీలు కోల్పోయారని ఆయన విచారం వ్యక్తంచేశారు. గౌతు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేశన శంకరరావు కోరారు. ఎన్నికల వరకే పార్టీలని తరువాత అంతా కలిసికట్టుగా బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. గత ఉద్యమ సాంప్రదాయాల్ని పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకొని, సంఘ బలోపేతానికి, బీసీల సమస్యల పరిష్కారానికి కృషి అంతా కృషి చేయాలన్నారు. జాతీయ రాష్ట్ర కమిటీల పిలుపులకు స్పందించి, జిల్లా స్థాయిలో కూడా ఉద్యమ కార్యాచరణను రూపొందించుకొని, పోరాటాలకు సిద్ధపడాలన్నారు ప్రతి గ్రామం వార్డు డివిజన్ లలో బీసీల జెండా ఎగిరేలా, సంఘం ఏ జెండాను ప్రతి ఒక్క బీసీ గుండెకు చేర్చేలా, జిల్లా కమిటీ కృషి చేయాలని కోరారు. గతంలో ఈ జిల్లా మొత్తం బీసీ ఉద్యమాలకు పట్టుగొమ్మగా ఉందని,అంతకుమించిసంఘాన్ని మరింత బలోపేతం చేయటానికి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పని విధానాన్ని మెరుగుపరుచుకుంటూ, సమిష్టి నాయకత్వంలో ఉమ్మడి కార్యాచరణతో ప్రతి ఒక్క కార్యక్రమం జయప్రదం అయ్యేలా కృషి చేయాలని కేశన శంకరరావు సూచించారు జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తూనే-పైకమిటీలు ఇచ్చిన పిలుపులను కూడా జయప్రదం చేసేందుకు కృషి చేయాలని క్యాడరు శంకరరావు పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ నాయకులు ముచ్చకర్ల సత్యనారాయణ,నరవ గోపాలకృష్ణ,బిల్డర్ చిన్న, మార్గాని సురేష్,దొమ్మేటి సోమశంకర్,మజ్జి అప్పారావు,వాసంశెట్టి గంగాధరరావు,మార్గాని వసంత కుమార్, ఎ.వి.వి.సత్యనారాయణ, సప్పా వెంకట రమణ, దేముడు,వెన్నా సత్య నారాయణ,మారుకొండ సుబ్రహ్మణ్యం (గోల్డ్), విన్నకోట మేఘనజా, కె.కె.సత్యనారాయణ,బూర కనకలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర రెండవ మహాసభ

**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తామని బిఓసి బోర్డును పునరుద్ధరించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం నందు కొవ్వూరు ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర రెండవ మహాసభ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు అండగా నిలవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రంగల హరీష్ కుమార్ , సిరి వరపు రామ శ్రీనివాస్ లను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ కమిటీ ముఖ్య సలహాదారులు, గౌరవ సలహాదారులు ఈమని మల్లికా, ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ రాష్ట్ర అధ్యక్షులు లింగమల్లి శ్రీనివాస్, కొవ్వూరు శాఖ గౌరవ అధ్యక్షులు ఎస్ పి వెంకన్న. కొవ్వూరు పట్టణ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## విజ్ఞాన,ఇతిహాసాన్ని తెలిపే చిత్రం మహావతార్

కరెస్పాండెంట్ కోడూరి శ్రావణి సత్తిరెడ్డి.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** పిల్లలకు విజ్ఞాన,ఇతిహాసాన్ని అందించే విధంగా మహవతార్ చిత్రాన్ని నిర్మించా రని ఈషా ట్యూషన్ సెంటర్ కరస్పాండెంట్ కోడూరి శ్రావణి సత్తిరెడ్డి అన్నారు. గురువారం కోరుకొండ రామకృష్ణ థియేటర్లో మహావతార్ నరసింహ యానిమేషన్ సినిమాకు ఉచితముగా సుమారు 500మంది విద్యార్థులకు టికెట్లు అందించి,చిత్రాన్ని తిలకింపజేసినట్లు కోడూరి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా కోడూరి సత్తిరెడ్డి దంపతులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు మార్గదర్శకాలు అందించే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ఉన్నాయని, పిల్లలకు విజ్ఞాన, ఇతిహాస సన్నివేశాలు ఎంతగానో ప్రారణ కలిగిస్తా యన్నారు.కావున ఈ చిత్రాన్ని అందరూ వీక్షించాలని ఉద్దేశంతో రెండు షోలు సుమారు 500మంది పిల్లలకు చూపించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి దంపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీగణపతికి సహస్ర దీపాలంకరణ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 23వ వార్డు నందివాడవారి వీధిలోని శ్రీ వజ్ర గణపతి ఆలయ మందిరం శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహెూత్సవాలు ,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 24 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో శ్రీలక్ష్మీ గణపతి స్వామివారికి గురువారం రాత్రి సహస్ర దీపాలంకరణ ఘనంగా నిర్వహించారు. పొత్తూరి యతిరాజ్ సంపత్ కుమార్ రేణుక దంపతులు,వారి కుమారుడు వెంకట సత్యనారాయణ సుమ దంపతులచే సహస్ర దీపాలంకరణ వైభవంగా జరిగింది.వాకచర్ల సూర్యకుమారి,పూసరపు ఆషా, వాడ్రేవు వెంకట నాగ హిమబిందు, పేరకం అనంత లక్ష్మి,పొత్తూరి వెంకటలక్ష్మి,మద్దుల సత్యవాణి,పైలా రమణి,పేరూరి వెంకట రమణ, నాగుమిల్లి శిరీష,హేమలత,వి.విజయలక్ష్మి,సోమిశెట్టి అన్న పూర్ణ, యలమర్తి దురా నాగలక్ష్మి రేవతి, మిరియాల రాధిక,బొర్రా పద్మ,సున్నపు గీతాంజలి తదితర మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం స్వామివారికి ఏకదశ హారతులు ఇచ్చారు.ఉదయం వెత్సా శ్రీనివాస మణికంఠ నాగశ్రీ సత్య ఆదిలక్ష్మి దంపతులు, దత్తాత్రేయ కదమ్ శారద దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సాయంత్రం లలితా పారాయణం జరిగింది.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఐ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వాకచర్ల భరత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## “ఆది గణపతి”నిమజ్జనంలో ఎమ్మెల్యే నల్లమిల్లి.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆది గణపతిని ప్రతిష్టించి నవరాత్రుల సందర్భంగా పూజలు నిర్వహించి, గురువారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ చేపట్టిన సారథ్యం కార్యక్రమం విజయవంతం కావాలని కూడా ఆ వినాయకుడిని మనం ఆరాధించాం. ఆ వినాయకుడి ఆశీస్సులతో ఈ సారథ్యం కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లాలో అత్యంత విజయవంతంగా మనందరి సమిష్టి కృషితో నిర్వహించుకున్నాం. గత ప్రభుత్వ%శీ% కి భిన్నంగా ఇవాళ వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి విద్యుత్ ఉచితంగా ఇవ్వడం, సింగల్ విండో విధానంలో అనుమతులు ఇవ్వడం కూడా జరిగింది అని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా లడ్డూ వేలంలో ఆయన పాల్గొని రూ 6500 కు దక్కించుకున్నారు.

# ఎడిటర్ వాయిస్

## దాతృత్వానికి ప్రతీక

అమ్మ అంటే త్యాగం. అమ్మ అంటే నమ్మకం. అమ్మ అంటే కరుణ. అమ్మ అంటే అనంతమైన ప్రేమ. కన్న తల్లి బిడ్డల కడుపు చూస్తుంది. అమ్మ చేతి స్పర్శ విశ్వాసాన్ని కూర్చే ఔషధం. ప్రేగు బందం పెనవేసుకున్న అమ్మకు మించిన దైవం లేదు. అమ్మ హస్తం అమృత తుల్యం. కన్న తల్లి ప్రేమను కురిపించడం సర్వసాధారణం. అమ్మ కాని అమ్మలు కూడా తల్లిని మరిపించి, సకల సపర్యలు చేస్తే అదో అద్భుతం, కనివిని ఎరుగని విశేషం. అవసరార్థులు, ఆకలితో అలమటించే అభాగ్యులు, తీవ్ర రోగాల బారిన పడి జీవచ్ఛవంలా బతుకులను ఈడుస్తున్న కడు పేదలకు తానే కన్న తల్లిగా మారి, సకల సపర్యలు చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడగలగడం ఆమెకే సొంతం. ఆమె జీవితం అవసరార్థులకే అంకితం. ఆమె ఓ ప్రపంచ శాంతిదూత, ఓ ఆపన్నహస్తం, స్వచ్ఛంద నేస్తం. ఆమె ఎవరో కాదు పేరులోనే తల్లిని ఇముడ్చుకున్న మహోన్నత మహిళ, మదర్ థెరిస్సా. అసాధారణ, అత్యుత్తమ శ్రేణి మహిళ మదర్ థెరిసా పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు పాటుపడిన కారణంగా ప్రపంచ దాతృత్వ గుణానికి ప్రతీకగా నిలిచిన నొబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా 2012 నుంచి ప్రతి ఏట 05 సెప్టెంబర్ రోజున "అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ)" పాటించారని ఐరాస నిర్ణయించడం ముదావహం. సామాజిక బాధ్యతను తట్టి లేపడం, దాతృత్వ చర్యలకు ప్రేరణనివ్వడంతో పాటు మానవాళి ఎదుర్కొంటున్న పేదరికం, ఆకలి చావులు, విద్య, సంక్షేమం లాంటి సమస్యల పట్ల పౌర సమాజాన్ని జాగృత పరచడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న సేవలు కూడా పెద్ద మార్పుకు నాంది పలుకుతాయని కూడా ప్రచారం చేయడం జరుగుతుంది. పేదరిక నిర్మూలన, పీడిత జనాల రక్షణ, ఆకలి కేకలకు అన్నం ముద్ద అందించడం, గాయపడిన గుండెలకు సాంత్వన కూర్చడం, సహానుభూతితో సమస్యలకు పరిష్కారం చూపడం లాంటి లక్ష్యంతో మదర్ థెరిసా తన జీవితాన్ని ఆసాంతం అవసర ప్రజా సేవకు అంకితం చేసారు. మదర్ థెరిసా జీవితం దాతృత్వ ఔదార్య స్ఫూర్తిని రగిలించడం జరుగుతోంది. అంతర్జాత దాతృత్వ దినం – 2025 ఇతివృత్తంగా "పేదరిక నిర్మూలనలో ప్రపంచ సంఘీభావం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. 26 ఆగస్టు 1910 పుణ్య గడియల్లో స్కోప్జీ, మర్సిడోనియాలో జన్మించిన మదర్ థెరిస్సా అసలు పేరు "అగ్నెస్ గోంక్సహ బొజాక్సిహివూ". ఆమె 27 ఆగస్టు రోజున బాప్టిజమ్ స్వీకరించడం జరిగింది. చిన్నారి చిన్నతనంలా నుంచే మిషనరీల్లో సేవలు చేయడం ప్రారంభించింది. అవసరార్థులు, అనాధలు, దీర్ఘకాలిక రోగులకు సేవలు చేయడానికి 1928లో ఇంటిని వదిలి 'సిస్టర్స్ ఆఫ్ లొరెటో'లో చేరి ఇండియాలో సేవలు అందించడానికి అంకితం అయి పోయింది. నన్స్ విభాగంలో శిక్షణ అనంతరం కలకత్తాలోని పాఠశాలలో టీచర్‌గా 1931 నుంచి 1948 వరకు సేవలు అందించింది. ఈ కాలంలో పేదరికాన్ని చూసి చలించిపోయి, శాశ్వతంగా సేవామార్గాన్ని నిర్ణయించుకుంది. 1950లో "మిషనరీస్ ఆఫ్ చారిటీ, కలకత్తా"ను ఏర్పాటు చేసి ఒక సమూహాన్ని ఏర్పరచుకొని మురికి వాడల్లో మగ్గుతున్న కడు పేదలకు స్వచ్ఛందంగా సేవలు చేయడం, విద్య బోధించం, ఆకలి తీర్చడం, రోగులకు ఉపశమన సేవలు చేయడం ప్రారంభించింది. తను నిర్మించిన మిషనరీ సామ్రాజ్యం 130కి పైగా దేశాలకు విస్తరించి లక్షలాది సేవకులకు కేంద్రంగా మారింది. ఇండ్లు లేని వీధి బాలలకు తానే అమ్మగా మారి సకల సపర్యలు చేసి, మానవతకు నిలువెత్తు రూపంగా నిలిచింది. మదర్ అమూల్య సేవలకు ప్రతిగా ప్రపంచ పౌర సమాజం పలు పురస్కారాలు ఆమెను వరించాయి. వాటిలో ప్రధానమైనవిగా భారత ప్రభుత్వ పద్మశ్రీ, జాన్ పోప్ శాంతి బహుమతి, కెన్నెడీ అవార్డు, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ పురస్కారం,



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఉపాధ్యాయులు... జ్ఞానజ్యోతి వెలిగించే దీపస్తంభాలు

భారత దేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఈ సంప్రదాయం వెనుక ఉన్న మూలకారణం విశిష్ట తాత్వికుడు, గొప్ప విద్యావేత్త, భారతరత్న గ్రహీత, భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. ఆయన ఒకసారి "నా పుట్టినరోజు ప్రత్యేకంగా జరపాల్సిన అవసరం లేదు. కానీ నా సేవలను గౌరవించాలనుకుంటే ఆ రోజు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోండి" అని అన్న సందర్భం నుండి ఈ దినోత్సవానికి శ్రీకారం చుట్ట బడింది. అప్పటి నుండి ప్రతి ఏడాది కోట్లాది మంది విద్యార్థులు తమ గురువులను సత్కరిస్తూ కృతజ్ఞతా నివాళి అర్పించడం ఆనవాయితీగా మారింది. భారతీయ సంప్రదాయంలో ఉపాధ్యాయుని స్థానం అత్యున్నతమైనది. తల్లిదండ్రులు మనకు జీవనాన్ని ఇస్తే ఉపాధ్యాయులు ఆ జీవనానికి జ్ఞానం, దిశా నిర్దేశం అందిస్తారు. శిష్యుడి ఆలోచన విధానాన్ని తీర్చిదిద్దడమే కాకుండా నీతి, నైతికతలు, విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని బోధించడం ఉపాధ్యాయుని గొప్ప కర్తవ్యంగా భావించ బడింది. అందుకే పురాణాలలో, శాస్త్రాలలో "గురు బ్రహ్మ:, గురు విష్ణుః, గురు దేవో మహేశ్వరః" అని ఉపాధ్యాయుని స్థాయిని దైవస్థాయిలో ఉంచారు. భారతీయ చరిత్రలో అనేక మంది గురువులు సమాజానికి దిశా నిర్దేశకులుగా నిలిచారు. చాణక్య చంద్రగుప్తుని సామ్రాజ్య నిర్మాతగా తీర్చిదిద్దాడు. ఆదిశంకరా చార్యులు భారతీయ ఆధ్యాత్మికతను పునరుద్ధరించారు. ఆధునిక యుగంలో జ్యోతిరావు ఫూలే, సావిత్రీబాయి ఫూలే విద్యా హక్కుల కోసం, ముఖ్యంగా స్త్రీలకు విద్యను అందించేందుకు పోరాడారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి విద్యా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా విధానానికి బలమైన పునాదులు వేశారు. ఈ తరహా మహనీయుల కృషి ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచింది. ఈ రోజుల్లో భారతదేశంలో సుమారు 47 లక్షల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వారి కృషిని గుర్తించి రాష్ట్రపతి చేత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేస్తారు. 1962 నుండి ఈ సంప్రదాయం కొనసాగుతూ వస్తోంది. 2024లోనే 130 మంది ఉపాధ్యాయులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండీ ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఒక విశిష్ట ఘట్టం. ఈ




అవార్డులు ఉపాధ్యాయుల సమర్పణకు, శ్రమకు సామాజిక గుర్తింపును కల్పిస్తున్నాయి. అయితే నేటి యుగంలో ఉపాధ్యాయ వృత్తి సవాళ్లతో నిండినదే. సాంకేతిక పరిణామం వలన విద్యార్థులకు అపారమైన సమాచారం అందుబాటు లోకి వచ్చింది. కానీ ఆ సమాచారాన్ని సరైన జ్ఞానంగా మార్చి, ఉపయోగకర దిశలో వినియోగించడం నేర్పేది మాత్రం ఉపాధ్యాయుడే. తల్లిదండ్రులు, సమాజం నుంచి విద్యార్థులపై అధిక మార్కులు, ర్యాంకుల కోసం ఒత్తిడి పెరుగుతున్న క్రమంలో ఉపాధ్యాయులు కేవలం బోధకులే కాకుండా మానసిక బలాన్ని అందించే మార్గదర్శకులుగా మారాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో వనరుల కొరత, మౌలిక సదుపాయాల లేమి కారణంగా అక్కడి ఉపాధ్యాయులు అనేక పాత్రలు పోషిస్తూ విద్యా యజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రవేశంతో పాఠ్య పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుం టున్నాయి. విద్యార్థి కేంద్రిత బోధన, నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మక ఆలోచనలపై దృష్టి పెట్టాల్సిన అవసరం వచ్చింది. ఈ కొత్త విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సరికొత్త శిక్షణలు పొందుతూ, సాంకేతిక వనరులు వినియోగిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్యావేత్త డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఒకసారి "ఒక గొప్ప ఉపాధ్యాయుడు దేశ భవిష్యత్తును నిర్మించ గలడు. విద్యార్థి మనసులో మంట వెలిగించగల శక్తి గురువుకే ఉంటుంది" అన్నారు. మహాత్మా గాంధీ "విద్య అనేది మనిషి శరీర, మానసిక, ఆత్మిక పరిమాణాల సమగ్ర అభివృద్ధి" అని చెప్పిన మాట ఉపాధ్యాయుని పాత్రను మరింత స్పష్టంగా తెలియజేస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు తమ గురువులను సత్కరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా మారింది. విద్యార్థులు ఒక రోజు పాటు ఉపాధ్యాయుల పాత్రను పోషించడం ద్వారా గౌరవాన్ని వ్యక్తపరుస్తారు. ఇది గురువుల పట్ల కృతజ్ఞతా భావాన్ని మాత్రమే కాక, ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని గుర్తు చేస్తుంది. సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా, కృత్రిమ మేధస్సు ఎంత విస్తరించినా ఉపాధ్యాయుని స్థానాన్ని మరెవ్వరూ భర్తీ చేయలేరు. యంత్రాలు సమాచారం అందించగలవు కానీ ఆ సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవడం నేర్పేది మాత్రం ఉపాధ్యాయుడే. అందువల్ల ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక వేడుక కాదు. ఇది సమాజాన్ని జ్ఞానవంతం చేసి, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల మహోన్నత సేవలకు సమాజం తరపున అర్పించే కృతజ్ఞతా నివాళి.

# గురుః సాక్షాత్ పరబ్రహ్మా!

ఒక సామాన్య మానవున్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చగల ధీర మేధావి గురువు. తొలి అక్షరం దిద్దించడం, వ్యక్తిత్వ వక్రగుణాలను సవరిస్తూ, సన్మార్గాలను చూపుతూ, అత్యున్నత స్థాయికి ఎదిగే వరకు మన వెంట నిడిచి, వెన్నెముకలా నిలిచి, నిరాశలో ఆశల విత్తులు నాటుతూ, కొవ్వత్తిలా తను కరిగిపోతూ రేపటి తరానికి దారి దీపంగా నిలుస్తూ, తడబడినపుడు ఊత కర్రగా మారగల మహోన్నత దైవ రూపం, నడిచే ఆదర్శాల నిధి గురువు మాత్రమే. పాఠ్యాంశాలను బోధిస్తూ, వెన్నుతట్టి నడక, నడతల్ని నేర్పుతూ, జ్ఞానోదయాన్ని కలిగించగల నిస్వార్థ జీవి ఉపాధ్యాయుడు. ఢిల్లీకి రాజైన సద్గురువుకు పాదాభివందనం చేసేది భాద్యతగల శిష్యుడే. పెరిగే మొక్కకు ఊత కర్ర ఉపాధ్యాయుడు. భగవంతుడితో భక్తుడి సంబంధం లాంటిదే గురు శిష్యుల పరమ పవిత్ర సంబంధం. గురువులు సృష్టి కర్త వంటి వారు. విద్యార్థికి జ్ఞానాన్ని అందించి, కొత్త విషయాలను నేర్పించే పాత్రను పోషిస్తారు. గురువు మార్గ నిర్దేశనం చేస్తూ, మోక్షం వైపు నడిపిస్తారు. గురువు పరంధాముడు, అజ్ఞాన చీకట్లను చిదిమేసి జ్ఞానోదయం కలిగించే వారు. గురువు పరివర్తకుడు, భవిష్యత్తు తీర్చిదిద్దే మేధావి. ఉపాధ్యాయుడు రేపటి తరం నిర్మాతలు. తరగతి గదుల్లోనే జాతి నిర్మాణం జరుగుతుంది. గురువుకను నమ్మిన శిష్యుడికి ఎదురుండదు. గురువు ప్రాధాన్యాన్ని గుర్తించిన డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచన మేరకు తన పుట్టిన రోజును భారతదేశ "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (నేషనల్ టీచర్స్ డే)"గా పాటించడం 1992 నుంచి ఆనవాయితీగా మారింది. విజ్ఞానం, లోక జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, వివేకం, విద్యాబుద్ధులు, శాస్త్రీయ దృక్పథం, మంచి అలవాట్లు, ప్రేరణ కల్పించడం, పొరపాట్లను నిర్దయగా సవరించడం, కెరీర్ నిర్మించడం లాంటి బహుముఖీల లక్ష్యాలను మదిలో నింపుకొని తమ విధులను సక్రమంగా, పవిత్రంగా నిర్వహించే గురువులు శిష్యుల దృష్టిలో బ్రహ్మ సమానులే. పుస్తకాల్లో పాఠాలను మాత్రమే బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులు. పాఠ్యాంశాలతో పాటు హృదయపూర్వకంగా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే మహామహులు మాత్రమే సద్గురువులు. పిల్లల్లో దయ, కరుణ, ఉత్సుకత, ధైర్యం, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ అనబడే విత్తులు నాటి నీడనిచ్చే మహా వృక్షాలుగా మార్చగల మహోన్నతులు సద్గురువులు. ఓపిక, బేషరతు త్యాగాల ప్రతిరూపం ఉపాధ్యాయులు. 05




సెప్టెంబర్ 1888 రోజున తికుత్తని, తమిళనాడులో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్, చిన్నతనం నుంచే అత్యుత్తమ విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. పాఠశాల విద్య అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో ఉన్నత విద్య పూర్తి చేశారు. అనంతరం మైసూర్ యూనివర్సిటీ, కలకత్తా యూనివర్సిటీల్లో అధ్యాపకుడిగా సేవలు అందించిన పిదప ఆంధ్ర, ఢిల్లీ, బెనారస్ హిందూ యూనివర్సిటీలకు విసిగా సేవలు అందించారు. ఆక్సఫర్డ్, చికాగో యూనివర్సిటీలతో పాటు యునెస్కో బోర్డులో తన సత్తా చాటారు. డా: రాధాకృష్ణన్ అద్వితీయ మేధో సంపత్తిని గుర్తించిన భారత ప్రభుత్వం 1952లో భారత ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అదే క్రమంలో 1954లో దేశ రెండవ రాష్ట్రపతిగా 1967 వరకు విశేష సేవలు అందించారు. యునెస్కో చొరవతో 05 అక్టోబర్‌న ప్రతి ఏట "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం" జరుపుకోవడం కూడా కొనసాగుతున్నది. 1954లో భారత రత్న స్వీకరించిన రాధాకృష్ణన్, 16 పర్యాయాలు నోబెల్ సాహిత్య బహుమతికి, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. ఫిలాసఫీలో లోతైన పరిజ్ఞానం కలిగిన రాధాకృష్ణన్, తన జీవితకాలంలో పలు ప్రఖ్యాత పుస్తకాలు రచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేదికగా మన గురువులకు కృతజ్ఞతలు తెలపడం, వారి దీవెనలు పొందడం, వారిని మనస్ఫూర్తిగా సన్మానించడం, సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రేమపూర్వకంగా ఉత్తరాలు రాయడం, విద్యాలయాల్లో సెల్ఫ్ గవర్నమెంటు డే పాటించడం, వారి సేవలను కొనియాడడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. నిస్వార్థ ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను తెలు పడానికి ఈ వేదిక ఎంతగానో ఉపకరిస్తుందని గమనించాలి. కంచే చేనును మెసినట్లు, నేటి ఉపాధ్యాయుల్లో కొందరు విధులను నిర్లక్ష్యం చేయడం, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడం, విధి నిర్వహణలో ఆల్కహాల్ సేవించడం, కాలక్షేపం కోసం ఉద్యోగం చేయడం, అభ్యంతరకరంగా ప్రవర్తించడం అత్యంత విచారకరం. రేపటి తరం నిర్మాతలుగా నేటి ఉపాధ్యాయులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి డిజిటల్–ఏఐ తరగతి గదుల్లో సాంప్రదాయంతో బోధనలు చేయడానికి ముందుకు రావాలని, ప్రతి విద్యార్థిని బాధ్యతగల పౌరులుగా మార్చడానికి కృషి చేయాలని కోరుకుందాం.

## పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్ నిరుపమాన సేవలు

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారథులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడం లో పేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025
www.viswamvoice.com



## పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపేందుకు శిక్షణ కార్యక్రమం...




**మండపేట... విశ్వంవాయిస్ న్యూస్...** పంచాయితీలను అభివృద్ధి పథంలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.సత్యనారాయణమూర్తి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ (పీఏఐ 2.0)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.సత్యనారాయణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో డీ.శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీల ద్వారా స్వచ్ఛత, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, డిజిటల్ గవర్నెన్స్ వంటి అంశాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. పంచాయతీల పనితీరును అంచనా వేసి, సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే పీఏఐ 2.0 ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, సర్పంచ్ లు మట్టపర్తి గోవిందరాజు, కుంచె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ లెక్చరర్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తున్న ఇ సమర్పణ కుమార్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. రాష్ట్ర రాజధాని అమరావతి లో శుక్రవారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన అవార్డు పొందనున్నారు. ఈయనకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మండపేట నుండి ముగ్గురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు...



**మండపేట ... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట టౌన్, రూరల్ నుండి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు లకు ఎంపికయ్యారని మండపేట మండల విద్య శాఖ అధికారి నాయుడు రామచంద్రరావు తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా కేంద్రం అమలాపురం లో ఈ అవార్డులు అందుకుంటారన్నారు. శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రేలంగి నాగకుమార్, శ్రీ సర్దార్ వేగుళ్ళ వీర్రాజు మున్సిపల్ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మేకా రామలక్ష్మి ,కేశవరం మండల ప్రాథమిక పాఠశాల పి ఎస్ హెచ్ ఎం చోడే కృష్ణమూర్తి లు జిల్లా స్తాయి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. వీరికి అవార్డులు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీపీ, జడ్పిటిసి




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని, రాజరాజేశ్వరి కాలనీలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాయవరం మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ, జడ్పిటిసి మంగతాయారు వెంకటరెడ్డి లు , మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ తో కలిసి గురువారం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం పథకం పాఠశాలలో మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేస్తూ, స్కూల్ ప్రాంగణంలో ఉన్న డైనింగ్ హాల్, కిచెన్ లను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి వెంకటరమణ, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సత్యనారా యణ, వెంకటరమణ, రామకృష్ణ ,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో జిల్లాస్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 04 :-** రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో జిల్లాస్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమమును జిల్లా ఎడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సిహెచ్ వి భరత లక్ష్మి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బివివి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా భరతలక్ష్మి మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎన్సిడిసిడి 3.0 లో రక్తపోటు, మధుమేహము,క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించినారు,క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ప్రస్తుతం పెరుగుట వలన ప్రభుత్వం వారు ఎన్సిడి 4.0 కార్యక్రమమును అమలు చేస్తూ క్యాన్సర్ వ్యాధిని మొదటి స్థాయిలోనే గుర్తించటం ద్వారా,చికిత్స అందించటం ద్వారా మరణములను తగ్గించవచ్చునని తెలిపారు.అలానే క్షయ వ్యాధిగ్రస్తులను గ్రామస్థాయిలో గుర్తించుటకు టిబి ఎంబిఏ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ లో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కళ్లెపరీక్ష నిర్వహించి,పరీక్ష చేయించడం ద్వారా క్షయ వ్యాధిని అరికట్టాలని సూచించారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సత్యనారాయణ కూడా ఈ కార్యక్రమాన్ని ఉదేశించి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కాకినాడ లోని గవర్నమెంట్ హాస్పిటల్లో 222 నెంబర్ గల ఓపి కి నేరుగా పింక్ రిఫరల్ తీసుకొని వెళ్లవచ్చునని అనంతరం పరీక్షలు త్వరితగతిన నిర్వహిస్తారని తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మరియు రామచంద్రపురంలో జిల్లా స్థాయిలో గల వివిధ పీహెచ్సీలు,అర్బన్ పిహెచ్సి ల నుండి ఏఎన్ఎం లకు,సిహెచ్ఓ లకు అధికారుల పర్యవేక్షణలో ఇప్పటివరకు




334 మంది శిక్షణ పొందారని,మరి కొన్ని రోజులు శిక్షణ జరుగుతుం దని, అనంతరము పట్టణ మరియు గ్రామస్థాయిలో 18 సంవత్సర ములు పైబడిన పురుషులలో నోటి క్యాన్సర్, మహిళలలో నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారి వివరములు సేకరించి వాటిని వైద్య అధికారులకు పంపిస్తారని, వైద్య అధికారులు వాటికి చికిత్స అందిస్తారని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి నుండి డాక్టర్ ప్రశాంతి,డాక్టర్ రాధాకుమారి, ముమ్మిడివరం డాక్టర్ ఇందిర,డాక్టర్ లోవసుధ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు,ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మేఘన,టీబి యూనిట్ సిబ్బంది డి లీల, భాను బేగం పాల్గొన్నారు.

# యూరియా ఎరువులు ప్రక్కదారి పట్టించినా కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో యూరియా, ఎరువులు, ప్రక్క దారి పట్టించిన ఎరువుల కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ శాఖ మార్కఫెడ్ సహకార శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి యూరియా ఎరువులు డిమాండు సరఫరా స్థితిగతులు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చడం నానో ఎరువుల ద్వారా ఉప యోగాలు రబి ప్లాన్ అఫ్ యాక్షన్ అంశాలపై సమీక్షిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ పిఏసిఎస్,లు ఆర్ఎస్ కె లు ఎరువుల లెక్కలు పక్కాగా ఉండాలన్నారు. యూరియా ఎరువులు పక్కదారి పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయా లన్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల సరఫరాపై ఏవైనా ఫిర్యాదులు లేదా సమాచా రాన్ని అందించేందుకు కోన సీమ కలెక్టరేట్లోని 08856బి 293104 ఫోన్ చేయవచ్చని రైతులకు సూచించారు. ఈ నంబర్ను ఎరువులు దుకా ణాలు, సొసైటీల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించా లని అధికారుల ను ఆదేశించారు ఖరీఫ్ లో సాగుతున్న వరి పంటలకు ఎరువులు అవసరాలకు అనుగుణంగా సమృద్ధిగా ఉన్నాయన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమి స్తోందన్నారు. కిలో ఎరువు కూడా పక్కదారి పడడానికి వీల్లేదన్నారు. సాగు అవస రాల మేరకే ఎరువులు తీసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల లెక్కలకు సంబంధించి ఫిజికల్, ఆన్లైన్ రికార్డులతో లావాదేవీలు పార దర్శకం గా ఉండాలన్నారు.జిల్లాలో యూరియాతో పాటు, డీఏపీ, ఎంవోపీ, ఎస్.ఎస్.పి. కాం ప్లెక్సు. ఎరువులు అందుబా టులో ఉన్నాయని వెల్లడిం చారు. వ్యవసాయ శాస్త్రవే త్తలు ,అధికారుల సూచ నలు మేరకే వాటిని విని యోగించాలని సూచిం చారు. నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా లో యూరియా, ఇతర ఎరువుల సరఫరాపై నిరంతర నిఘాతో అప్ర మత్తంగా ఉండాలని పక్కదోవ పట్టేందుకు ఆస్కారం లేకుండా పక డ్బందీ చర్యలు తీసు కుంటున్నామని, ప్రత్యేక బృందాలతో విస్తృత తని ఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని ఎరువులకు కొరత రాకుం డా ప్రభుత్వం పటిష్ట ప్రణా ళికలను అమలుచే స్తోందన్నారు. పరిశ్రమలు, రవాణా శాఖల అధికారు లతోనూ సమన్వయం చేసుకోవాలని సూచిం చారు. ఎరువులు అందు బాటులో ఉన్నట్లు తెలి పారు. ఎరువులను సరైన విధంగా వినియోగించా లని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలన్నారు. రైతుల కు నానో ఎరువుల ప్రయో జనాలపై అవగాహన కల్పించి-డ్రోన్ సహాయంతో నానో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించేందుకు రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అనుకరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు మాట్లాడుతూ ఈ నెలలో 3500 మెట్రిక్ టన్నులు యూ రియా ఎరువులు రానున్నాయ న్నారు రెండు మూడు రోజులలో 950 మెట్రిక్ టన్నులు ఎరువులు జిల్లాకు రానున్నాయన్నారు. ఎటువంటి ఎరువులుకొరత లేదని సమృద్ధిగా సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు నేచురల్ ఫార్మింగ్ విధానంలో రసాయన ఎరువుల వినియోగా న్ని తగ్గించాల్సిన అవస రాన్ని రైతులకు వివరించా లన్నారు. పెట్టు బడిని తగ్గించేందుకు ప్రభుత్వం నానో యూరియా వినియో గాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. రైతులు ఎకరానికి సుమారు మూడు నుంచి నాలుగు యూరియా కట్టలను వినియోగిస్తు న్నారని, అయితే, ఏటా ఒక్కో యూరియా కట్టను తగ్గించుకుని, దాని స్థానంలో నానో యూరి యాను పిచికారి చేయాలన్నారు. దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని అంతేగాకుండా దిగుబడి కూడా పెరుగుతుందన్నా రు. నానో ఎరువుల డ్రోన్ స్ప్రే యింగ్ ద్వారా సమయం, ఖర్చు ఆదా అవడంతో పాటు పంటకు పూర్తిగా ఎరువుల లభ్యత ఉంటుందని, కూలి ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు అధికా రులు క్షేత్రస్థాయిలో ఉంటూ నిరంతరం పర్యవే క్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా జాయిం ట్ కలెక్టర్ టీ నిశ్శాంతి జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, మండల వ్యవ సాయాధి కారులు తదిత రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం పర్యటన






**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 4** కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ) ను మరింత బలోపేతం చేయడం, వలస కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం డిఆర్ఓ కె. మాధవి నేతృత్వంలో కే సి ఎం బృందం హైదరాబాద్‌లోని రీజినల్ పాస్పోర్ట్ ఆఫీస్ (ఆర్ పి ఓ మరియు ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రెంట్స్ (పి ఓ ఈ కార్యాలయాలను మర్యాదపూర్వకంగా సందర్శించింది. ముందుగా రీజినల్ పాస్పోర్ట్ ఆఫీసర్ శ్రీమతి జె. స్నేహజ గారిని కలిసిన బృందం, పాస్‌పోర్ట్‌కు సంబంధించిన పలు సందేహాలను వివరణాత్మకంగా తెలుసుకుంది. ఆఫీస్ పరిధిలో పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియ, ఎదురయ్యే సమస్యలు, దరఖాస్తుదారులకు సులభతరమైన మార్గాలు వంటి అంశాలపై ఎలవర్తి రాహుల్, సెక్షన్ ఆఫీసర్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి బృందం ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రెంట్స్ శ్రీ ఆనంద్ దేవులపల్లి ని కలిసింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యకలాపాలను ఆయనకు వివరించారు. వీసా దుర్వినియోగం, అనధికారిక ఏజెంట్ల వల్ల వలస కార్మికులు ఎదుర్కొనే సమస్యలు, వారి డేటా సేకరణ, విదేశాల్లో మరణించిన వారి బీమా క్లెయిమ్‌లు, పాస్‌పోర్ట్ లేని వారి పార్థివదేహాల రవాణా విధానాలు, అలాగే అధీకృత రిక్రూటింగ్ ఏజెంట్ల రిజిస్ట్రేషన్ అర్హతలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. అసిస్టెంట్ పి ఓ ఈ వి గకూడా వలస విధానాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి కే సి ఎం బృంద సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ పర్యటనలో కే సి ఎం సమన్వయకర్త జి. రమేష్, కె. సత్తిబాబు, ఎస్.బి. సఫియా, దుర్గ అమ్మాజీ పాల్గొన్నారు. కే సి ఎం బృందం ఈ పర్యటన ద్వారా వలస కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్త మార్గాలను కనుగొనడమే కాకుండా, చట్టబద్ధ మార్గాల్లో వలసలు సజావుగా సాగేందుకు అవసరమైన అవగాహనను పెంపొందించుకోవడం ముఖ్య ఉద్దేశంగా ఉందని డిఆర్ఓ మాధవి గారు పేర్కొన్నారు.


## అమ్మ సీతమ్మ సేవాసమితికి సత్కారం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం గ్రామంలో అమ్మ సీతమ్మ సేవ సమితి ప్రెసిడెంట్ సానబోయిన బాలాజీని సెక్రెటరీ సానబోయిన శ్రీనును మరియు సంఘ సభ్యులనుసత్కరించిన కాశి అన్నపూర్ణమ్మసేవాసంస్థ వారు. కాశి అన్నపూర్ణమ్మ సేవా సంస్థ మూడవ వార్షికోత్సవ సందర్భంగా లక్ష్మీ పోలవరం శివారు లంక పొలం అమ్మ సీతమ్మ సేవాసమితి వారు చేస్తున్న సేవలకు అభినందిస్తూ విక్టరీ వెంకట రెడ్డి ముని రెడ్డి వారి చేతుల మీదుగా సన్మానించడం జరిగినది. వారుమరిన్ని సేవా కార్యక్రమాలు చేసే విధంగా ప్రోత్సహిస్తూ అమ్మ సీతమ్మ సేవా సంస్థలోని సభ్యులందరినీసన్మానించి సత్కరించారు.

## వివాదాస్పద ఫ్లెక్సీలపై కఠిన చర్యలు తప్పవు

### పి.గన్నవరం సీఐ భీమరాజు హెచ్చరిక



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట సబ్ డివిజన్ పి .గన్నవరం సర్కిల్ పరిధిలో ఇటీవల జిల్లాలో ఫ్లెక్సీలుకు సంబంధించి వివాదాస్పదమైన వ్యాఖ్యలు ప్రచురణ విషయంలో కఠినమైన హెచ్చరికలు తప్పవని పి గన్నవరం సీఐ భీమరాజు తెలిపారు. జిల్లా పేరు విషయంలో ఆ సీమ.... ఈ సీమ..... అని కొంతమంది ప్రచురించడం జరుగుతుందని సీఐ భీమరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా ప్రకటించడం జరిగింది. ఎవరైనా సరే ఇకనుంచి ఫ్లెక్సీలో పేరు విషయంలో రెండు వర్గాల మధ్యన విద్వేషాలు గానీ, వైషమ్యాలు గానీ రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు పెడితే ఆ ఫ్లెక్సీని వెంటనే తొలగించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అని సిఐ భీమరాజు హెచ్చరించారు. అలాగే ఆ ఫ్లెక్సీలో ఏ విధమైన అనుచిత వ్యాఖ్యలు ఉన్నా దానికి కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. పి.గన్నవరం సర్కిల్ పరిధిలో ఉన్న ఫ్లెక్సీ షాప్ ఓనర్లు అందరికీ కూడా పోలీసు వారి హెచ్చరికలు జారీ చేశారు.

## కుల విద్వేషాలు సృష్టించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం ,తదితర ప్రాంతాల్లో ఇటీవలే ఫ్లెక్స్ లలో కులాల విద్వేషాలను రేపే విధంగా మీరెంత మీ స్థాయి ఎంత పండబెడతాం కొడకల్లారా అంటూ కృటేషన్ లు రాస్తూ కులాల మధ్య గొడవలు సృష్టించే విధంగా, అలాగే కళ్యాణ్ సీమ, బాబు సీమ ,అంటూ మరియు ఫ్లె క్స్ ప్రింట్ చేసే వారిపై అలాగే శుభలేఖలు మీద అంబేద్కర్ కోనసీమ అని ప్రింట్ ఇవ్వకుండా కోనసీమ జిల్లా అని వేసే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని గురువారం కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అలాగే అల్లవరం మండల ఎమ్మార్వో మరియు ఎంపీడీవో లకు కూడా ఈ విషయమై వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ దళిత నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్,సిపిఎం మాలమహానాడు, దళిత సేన దళిత ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

## కాకినాడ జిల్లాలో కలపాలని మంత్రులకు వినతి పత్రం





**రామచంద్రపురం నియోజకవర్గం. విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 04 :-**రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం కన్వీనర్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మరియు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి అఖిల పక్ష జేఏసీ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు,కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, పి.వై.ఎల్ నాయకుడు వానపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యూర్ కోడ్ ద్వారా రేషన్ కార్డుదారులు తమ అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడించవచ్చు

జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 4** రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ నిత్యాసరాలు పంపిణీ వాహనాలను రద్దుచేసి రేషన్ షాపుల ద్వారా రేషన్ జారీ ప్రక్రియ ప్రారంభించాక రేషన్ పంపిణీ పట్ల ప్రజల అభిప్రాయాలను తెలుసు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రేషన్ షాపు వద్ద నోటీసు బోర్డులో ఒక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిందని దాని ద్వారా కార్డుదారులు తమ తమ అభిప్రాయాలను నిర్భయం గా నిష్పక్షపాతంగా వెల్లడిం చే అవకాశం ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ గురువారం తెలియజేశారు. ఈ క్యూఆర్ కోడ్ అనేది ప్రతి రేషన్ షాప్ వద్ద ఉందని కార్డుదారు తమ సెల్ ఫోన్ ద్వారా స్కానింగ్ చేస్తే లింకు ఓపెన్ అవు తుందని ఆ లింకు ద్వారా రేషన్ షాప్ నెంబరు, కార్డు నెంబరు ఇచ్చాక ఈనెల సరుకులు తీసుకున్నారా లేదా తీసుకున్నట్లయితే సరుకుల నాణ్యత సంతృప్తి కరంగా ఉందా లేదా షాపు దారు సరైన ధర వసూలు చేస్తున్నారా అదేవిధంగా తూకం సరిగా ఉంటుంద లేదా మరియు రేషన్ షాపు డీలరు కార్డుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తున్నారా లేదా అనే ఐదు ప్రశ్నలకు అవును కాదు ద్వారా సమాధానం ఇవ్వచ్చునన్నారు లబ్ధిదా రుల ఫోన్లో లబ్ధిదారుల అభిప్రాయాలను నిర్మొహ మాటంగా ఏ విధ మైన ఒత్తిడికి లొంగాల్సిన పనిలేదనీ నిష్పక్షపాతంగా మీరు జవాబు ఇవ్వవచ్చు నన్నారు.అయితే ఈ క్యూఆర్ కోడ్ సౌకర్యం ఉన్నట్లు చాలామంది వినియోగదారులకు తెలవదని అందువల్ల పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దారులు మరియు రేషన్ డీలర్లకు ఈ విష యంలో అవగాహన కల్పించామని వివిధ మండలాల తాసిల్దార్లు కూడా మండల స్థాయిలో పత్రికా ప్రకటన ఇవ్వాలని జిల్లా సరఫరాధికారి కోరి ఉన్నారు.ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఇచ్చిన అభిప్రాయ సేకరణ నేరుగా ప్రభుత్వా నికి వెళుతుందని మధ్యలో ఎవరికీ తెలపడం గాని వేధింపులు గాని ఏమీ ఉండవని అందువల్ల ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించాలని ఆయన ప్రకటనలో కోరారు.మీరిచ్చే ఈ విధ మైన అభిప్రాయాల వల్ల ప్రభుత్వం మరింత మెరు గైన రేషన్ సేవలు అందిం చడానికి ఆస్కారం ఉంటుం దని తెలియచేశారు.

## పరాయి రాష్ట్రాన్ని ప్రోత్సహించడం పద్ధతి కాదు

జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి




**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ సెప్టెంబర్ 4:** రాష్ట్రంలో ఉల్లి పంటను పండించే రైతులు సరైన గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఇబ్బందులు నేపథ్యంలో జిల్లాలో ఉల్లి వ్యాపారులు రైతుల పట్ల ఏమాత్రం శ్రద్ధ తీసుకోకుండా సోలాపూర్ ఉల్లిపాయలు కొంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని కలెక్టర్ పౌరసరఫరాలు నిషా%శీ%తి తీవ్ర అసంతృప్తినీ గురువారం ఒక ప్రకటన ద్వారా వ్యక్తం చేశారు ఈ విధంగా మన రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా పరాయి రాష్ట్రాన్ని ప్రోత్సహిం చడం మన రైతులకి నష్టదా యకమే కాకుండా మార్కెట్ పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని కూడా గండి పడుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఉల్లిపాయల రైతులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కూడా నేరుగా కర్నూలు ఉల్లిపాయలు కొను గోలు చేసి స్థానిక రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే అందజేస్తున్నారని అందు వల్ల సాధారణ వ్యాపా రులు కూడా కర్నూలు ఉల్లికొని ప్రోత్సహించాలన్నారు ఇప్పుడున్న మార్కెట్ స్థితి గతులను అర్థం చేసుకుని ఉల్లిపాయల అక్రమ నిల్వకు ఎవరూ పాల్పడవద్దని, అక్రమాలకు పాల్పడినచో కఠిన చర్యలు ఉంటాయని తెలియ జేశారు.ముఖ్యంగా రావు లపాలెం చొప్పెల్ల మండపేట అమలాపురం ఉల్లి వ్యాపారులు ప్రభుత్వ ఆశయానికి పూర్తిగా మద్ద తుకు పలుకుతూ సహక రించాలన్నారు.ఉల్లి రైతాంగాన్ని అన్ని విధాల ప్రోత్సహించాలని తెలియజేశారు.జిల్లా పౌరసర ఫరాల అధికారి తగిన నిఘా చర్యలు చేపట్టాలని తూనికలు కొలతలు ఆహార భద్రత శాఖల సమన్వ యంతో తనిఖీలు నిర్వ హిస్తూ అక్రమ నిల్వలను అరికట్టాలని సరైన లైసెన్సులు మంజూరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.

## హమ్మయ్య..కొంత ఉపశమనం...

కడప : వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళు లర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు.

# జగనన్న ఖాళీ ఇళ్ళ స్థలాలపై సర్వేకు ఆదేశాలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2019-2024 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల కేటాయింపులో అవకతవకలను సరిచేసే కార్యక్రమానికి ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వం తాజాగా తెర లేపింది. అర్హులైన సాధారణ లబ్దిదార ప్రజల ముసుగులో వై.కా.పా. నేతలు, కార్యకర్తలు, అనుచరులకు అడ్డగోలుగా స్థలాలు ఇచ్చేశారు. మరికొందరు ఈ స్థలాలను ఇతరులకు బదలాయింపులు, క్రయవిక్రయాలు చేసేశారని, పంపిణీ చేయగా ఇంకా కొన్ని ఇళ్ళ స్థలాలు మిగిలే ఉంటాయని ఈ ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. నిజానికి ఈ స్థలాలపై తర్వాత వచ్చే ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించే వీలు లేకుండా ముందు కాళ్ళకు బంధం వేసిన సామెత మాదిరిగా జగన్ ప్రభుత్వం కేటాయించిన స్థలాలను లబ్దిదారులు అందరికీ 2019-2024 లోనే రిజిస్ట్రేషన్లను చేసేంది. ఇక జగనన్న ఇళ్ళ స్థలాలు లబ్దిదారులకు పంపిణీ చేయకుండా సాంకేతికంగా ఖాళీలు అంటూ లేవు. ఐతే కొంత మంది లబ్ధిదారులు మాత్రమే




ఇండ్లను నిర్మించుకోగా మరి కొందరు మాత్రం నిర్మించు కోలేదు. ఈ క్రమంలో ఈ భూముల ప్రస్తుత వాస్తవ స్థితిపై నివేదికలను సమర్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఆ స్థలాలపై సర్వే చేయాలని కలెక్టర్లు మండల తాహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని అన్ని జగనన్న కాలనీల్లో స్థలాలు పొందిన లబ్ధిదారుల్లో అర్హులు ఎంత మంది, అనర్హులు ఎంత మంది ఉన్నారనే అంశంపై సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం తాహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ వీఆర్వోలు, సర్వే సిబ్బందితో తాహసిల్దార్ అల్లాడి తాతారావు గురువారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఖాళీ స్థలాల వివరాలపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జగనన్న ఇళ్ళ స్థలాలు ఖాళీగా లేవనీ, వాటిని నాటి ప్రభుత్వమే లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేసిందని బదులిచ్చారు. అయినప్పటికీ రెవెన్యూ విభాగంలోని వీఆర్వోలు, సర్వేయర్లపై సర్వే పని భారం పడింది. అంతే కాకుండా వినాయకుడి చవితి నిమజ్జన కార్యమాల్లో ఏ అపశృతి చోటు చేసుకోకుండా, సారా సేవన మరణాలు జరుగకుండా దగ్గర ఉండి పర్యవేక్షించాలని వీఆర్వోలను తాహసిల్దార్ తాతారావు ఆదేశించారు. మరోపక్క అన్నవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా ఈ గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉత్సవాల్లో బందోబస్తులో పాల్గొన్నారు.

# నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు....**

**కరప:విశ్వం వాయిస్ న్యూస్** నగర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను నేడు కూటమి ప్రభుత్వం కొత్త రోడ్లను వేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. దుమ్ముల పేట నుండి కుంభాభిషేకం వరకు నిర్మిస్తున్న రోడ్లను గురువారం శాసనసభ్యులు కొండబాబు నగరపాలక సంస్థ మరియు కే ఎస్ పి ఎల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం మరియు కాకినాడ బీచ్ కు వెళ్లే ప్రధాని రహదారి పెద్ద పెద్ద గొంతులు ఏర్పడి రోడ్డు పాడై ప్రమాదాలు జరిగిన గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రమణయ్యపేట నుండి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు 100 అడుగుల రోడ్డు నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం అర కిలోమీటర్ రోడ్డు వెయ్యలేకపోగా డంపింగ్ యార్డ్ చెత్తతో రోడ్డుపై అడ్డుగా వేసి ప్రజలు





రాకపోకలు సాగించలేని విధంగా తయారు చేశారని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రహదారి గుండా నిత్యం వేల వాహనాలు పోర్టుకు మరియు ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం సాగిస్తుంటాయని, నేడు కూటమి ప్రభుత్వం ఈ ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చి నూతన రోడ్డు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్ పి ఎల్ ప్రతినిధులు జాకబ్, కోస్ట్ గార్డ్ అధికారులు మరియు స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అల్లం రాజు, మూగు రాజు, ఎరుపిల్లి రాము, చొడుపిల్లి సతీష్, ఎలిపే శ్రీనివాస్, మోస పేతురు, అర్జల్ల దాసు, చీకట్ల ఆనంద్, మోస అబ్బాయి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాకు అన్ని కులాలు సమానమే కుల వివక్ష వద్దు

హెచ్చరించిన ఎం ఎల్ ఎ ఆనందరావు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ లో కుల రక్కసిని రాజేస్తున్నారు. అన్ని వర్గాలు నన్ను ఎన్నుకున్నారు. కూటమి ప్రభుత్వం లో అరాచక శక్తులను ఊపిక్షించం అంటూ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియా లో ఏ కులం వారు కవ్వింపు చర్యలకు పాల్పడినా వారిపై చర్యలు తప్పవని



ఎమ్మెల్యే ఆనందరావు హెచ్చరించారు. పోలీస్ కు తగిన సూచనలు చేస్తున్నానని వారు అటువంటి వారిని కట్టడి చేయడానికి తనవంతు సహకారం చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. సంఘ విద్రోహ శక్తులపై ఉక్కుపాదం మోపాలని మెట్ల రమణబాబు అన్నారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రమణబాబు అన్నారు.ఈ సమావేశంలో నల్లా స్వామి, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ అబ్బిరెడ్డి చంటి, బొర్రా ఈశ్వరరావు, ఆశెట్టి ఆది బాబు, చింతలపూడి సత్తిబాబు, బోనం సత్తిబాబు పెద్దిరెడ్డి నాయుడు, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ లో పోలీస్ క్యాంటిన్ ప్రారంభం....

**కాకినాడక్రైమ్ : విశ్వం వాయిస్ న్యూస్** పోలీసు సిబ్బందికి కావలసిన అన్ని రకాల గృహోపయోగ వస్తువులు అందుబాటు ధరలలో లభించే కొత్త సబ్సిడరీ కాంటీన్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.షాన్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ప్రారంభించారు.ఎయిర్ కండిషనర్లు, ఫ్రిజ్లు, మిక్సీలు, గ్రైండర్లు, ఫ్యాన్లు, ఇతర హోమ్ అప్లయన్సులు మరియు యూనీఫార్మ్ అవసరమైనవి అతి సరసమైన ధరలకే లభ్యమవుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.పోలీసు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక



హంగులతో ముస్తాబైన కాంటీన్ ఏర్పాటు చేశామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్,కాకినాడ ఎస్డిపిఓ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్,ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు,కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె.వి. సత్యనారాయణ,ఏఆర్ డిఎస్పి వి. శ్రీహరిరావు సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ పుల్లింగ్ మరియు ప్రాచీన వస్తువుల పేరుతో మోసం

.....ఐదుగురు నిందితుల అరెస్టు

.......ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి....

.......జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి....

**కాకినాడక్రైమ్: విశ్వం వాయిస్ న్యూస్** ప్రాచీన, విలువైన, అరుదైన పురాతన వస్తువులు లేదా నాణేలు ఉన్నాయని వాటిని వాటి విలువ బయట మార్కెట్లలో కోట్ల రూపాయలలో ఉంటాయని ప్రజలను నమ్మిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అంతేగాక తమకు అమృత ట్రస్ట్ అనే అనాధ శరణాలయం ఉందని ఆ ట్రస్టుకు పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ఆ వచ్చిన డబ్బులను పేద విద్యార్థులకు, వృద్ధులకు, రోగులకు, అనాధలకు





ఆన్లైన్ ఖాతాను ప్రారంభింప చేయించి వాటిలో కొంత సొమ్మును ప్రజలకు ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్న ఈ ముఠాను గురువారం కాకినాడలోని గాంధీనగర్ పార్కు వద్ద అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ తెలిపారు. కాకినాడ సూర్యనారాయణ పురానికి చెందిన షేక్ సర్దార్ ఏ గుణఏ గుణ గుణశేఖర్ ఏ మహేశ్వర్ రెడ్డి, విశాఖకు చెందిన దువ్వ రాజశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన జమ్ము లక్ష్మీ దుర్గ, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామానికి కండవల్లి శ్రీను, కాకినాడ రామారావు పేటకు చెందిన పడాల వెంకటరమణలు ఈ మోసాలకు పాల్పడుతున్నారని వీరి నుంచి ఆరు నకిలీ ప్రాచీన నాణెలు, ఒక నకిలి ప్రాచీన ప్లేటు, నాలుగు నకిలీ ధృవపత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంప్లను స్వాధీనం చేసుకున్నట్లు గురువారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రాచీన, విలువైన, అరుదైన వస్తువులు తమ వద్ద ఉన్నాయని వాటిని బహిరంగ మార్కెట్లలో అమ్మితే కోట్లలో డబ్బులు వస్తాయని ప్రజలు నమ్మించి కాజేస్తారన్నారు. ప్రాచీన నాణేలు, ప్రాచీన ప్లేట్లను అను నకిలీ వస్తువులు తయారుచేసి తర్వాత వాటిని టెస్టింగ్ చేయాలని తర్వాత వాటినికొనే పార్టీలను రప్పిస్తామని నమ్మిస్తారన్నారు. ఒక పార్టీ వస్తుందని అతనికి లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. పడాల వెంకటరమణ నకిలీ ప్రాచీన ప్లేటును, దువ్వ రాజశేఖర్, కొండపల్లి శ్రీను, జమ్ము లక్ష్మీదుర్గలు నకిలీ ప్రాచీన నాణెములను తయారు చేయించి ఆ నాణేలను షేక్ సర్దార్కు ఇవ్వగా వాటిని సర్దార్ ట్రాన్స్ఫార్మర్ ఆయిల్లో అయస్కాంతం రజను కలిపి బాగా మరిగించి మిశ్రమం తయారుచేసి నకిలీ నాణెములకు లేపనం చేసి నిజమైన వాటిగా రైస్ పుల్లు టెస్టు, నీడిల్ టెస్టు, ఉజాల టెస్టులను చేసి వాటిని అమ్ముకోవడానికి తామే పార్టీల రప్పిస్తామని ప్రజలను మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారన్నారు. అప్పుడు ఇదే ముఠా షేక్ సర్దార్ను అమృత ట్రస్ట్ మేనేజర్ గాను, దువ్వ రాజశేఖర్ను హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ గాను, కండవల్లి శీనును సెకండ్ హ్యాండ్ డిపార్ట్మెంట్ గాను వ్యవహరిస్తూ తప్పుడు పాత్ర సృష్టించి వారి హోదాలకు సంబంధించి స్టాంపులను తయారుచేసి ప్రజలను మోసం చేసి ప్రజలకు ఆన్లైన్లో బ్యాంకు ఖాతాలు ఓపెన్

మోసం చేస్తూ డబ్బులు

చేస్తామని చెప్పి వారి నుండి 13వేల రూపాయలు వసూలు చేస్తారన్నారు. ట్రస్టు నుండి కోట్ల రూపాయల నగదును మోసపోయిన ప్రజల ఖాతాలో పడతాయని నమ్మించి వచ్చిన డబ్బు బ్యాగులలో భద్రపరిచి ఒక ఇంట్లో తాళం వేసి అమౌంట్ ప్రాసెసింగ్లో ఉన్నదని నమ్మించి బ్యాక్ ఖాతా ఓపెన్ చేయనీకుండా ఇంకా ప్రాసెస్లో ఎకౌంట్లు ఉన్నాయని కొంత డబ్బు అవసరమని నమ్మించి మోసపోయిన ప్రజల నుండి నేరుగా జమ్మూ లక్ష్మీ దుర్గ అకౌంట్కు నగదును వేయించుకొని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. చాలామంది ఈ విధంగా మోసపోస్తున్నారని అయితే తెలియజేయడానికి ముందుకు రాకపోవటం లేదని ఆయన చెప్పారు. అలాగే ఈ రెండు రోజుల్లో జరిగే వినాయక చవితి నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఇందులో ఎటువంటి వివాదాలు, ఘర్షణలు లేకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తి చేయాలని కోరారు. ప్రజలు అవగాహనతో మెలగాలని ఇటువంటి తరహా మోసాలు తెలిస్తే తమకు తెలియజేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, కాకినాడ ఎస్బి డిఎస్పి కెవి సత్యనారాయణ, కాకినాడ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, కాకినాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాగణపతి ఆలయంలో గణపతి నవరాత్రులు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక తాలూకా ఆఫీసు ఉత్తర వీధిలోని శ్రీ విద్యాగణపతి ఆలయంలో 27వ వార్షిక గణపతి నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఉదయం వాడ్రేవు వెంకట్రావు, గృహలక్ష్మి దంపతులచే మాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం , గరిక పూజ, గణపతి హెూమం, నీరాజన మంత్రపుష్పాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిత్యపూజలు యధావిధిగా జరిగాయి. శ్రీ విద్యాగణపతి దేవాలయ భక్తబృందం, శ్రీ గణేష్ గాయత్రి యూత్ అసోసియేషన్ సభ్యులు పర్యవీక్షించారు. శుక్రవారం ఉదయం 8గంటలకు రుద్రాభిషేకం, శనివారం ఉదయం 11గంటలకు శ్రీ సిద్ధి వినాయక స్వామి ఊరేగింపు అనంతరం నిమజ్జనం జరుగుతాయి.

## భాస్కర్ నగర్ సొసైటీ అవకతవకలపై చర్యలు తప్పవు

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చొరవతో జోరుగా విచారణ

టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : భాస్కర నగర్ సొసైటీ వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చొరవతో విచారణ జోరుగా జరుగుతోందని, అవకతవకలపై చర్యలు తప్పవని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, భాస్కర్ నగర్ సొసైటీ అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్యే వాసు అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని గుర్తుచేసారు.మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవో, జిల్లా సహకార అధికారి,జిల్లా రిజిస్ట్రార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు తదితరులతో కూడిన కమిటీ విచారణ వారంలోగా పూర్తికాగలదని తెల్పిందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారి ఆస్తులు సీజ్ చేయబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే గాంధీపురం సొసైటీ గురించి కూడా మీడియాలో వచ్చిన వార్తలపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే వాసు ఇప్పటికే కోరారని మజ్జి రాంబాబు తెలిపారు.

# ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

అన్నదేవరపేట, రాగోలపల్లి ప్యాక్ సొసైటీల సందర్శన, రికార్డుల పరిశీలన

రైతులతో కలెక్టర్ పి ప్రశాంతి ముఖాముఖి



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** తాళ్లపూడి మండలంలోని రాగోలపల్లి, అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలలో ఎరువుల వినియోగం, సరఫరా పరిస్థితిని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ , భూసారం, పంట విస్తీర్ణం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని దశల వారీగా ఎరువులను వినియోగించు కోవాలని రైతులకు సూచించారు. ఎరువులు ఎక్కువగా వేసినంత మాత్రాన దిగుబడి పెరగదని, బదులుగా నష్టం ఎక్కువ అవుతుందని అన్నారు. అవసరానికి మించి ఎరువులు వాడకూడదని హెచ్చరించారు. అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలో ఈ సీజన్‌లో 65 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఇది గత సీజన్ కంటే ఎక్కువ అని కలెక్టర్ వివరించారు. రాగోలపల్లి ప్యాక్ సొసైటీలో మాత్రం గత సీజన్, ప్రస్తుత సీజన్ వినియోగం దాదాపు ఒకే స్థాయిలో ఉండి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం పంటలకు సరిపడే విధంగా ఎరువులు కేటాయించి సమయానికి సరఫరా చేస్తోందని, యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియా సరఫరా వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు అవసరమైన ఎరువులు అందిస్తున్నామని వివరించారు. పంట సాగు కు అనుగుణంగా దశల వారీగా ఎరువులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్యాక్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# రొంగల గోపీశ్రీనివాస్, బొమ్ముల దత్తులను సత్కారం

- బీజేపీలో నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తింపు ఉంటుంది
- ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుల ఆత్మీయ సమావేశం బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఓబీసీ మోర్చా నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన బొమ్ముల దత్తును, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా మరొకసారి నియమితులైన రొంగల గోపి శ్రీనివాస్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడి నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని,ఇప్పుడు రాష్ట్ర బాధ్యతలు స్వీకరించిన బొమ్ముల దత్తు,రొంగల గోపి శ్రీనివాస్
రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని తెలియ జేసారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర,పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేలంగి శ్రీదేవి,కోడూరి లక్ష్మి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ ,ఆడబాల రామకృష్ణ ,నర్సిపల్లి హారిక ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిపాటి స్వర్ణ రజనీ ,అసెంబ్లీ కన్వీనర్ యెనుముల రంగారావు , నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తంగేళ్ల పద్మావతి ,కంది కొండ రమేష్ , వీరా వీరంజనేయులు , పిల్లాడి రుద్రయ్య ,బండి సత్యప్రసాద్ ,మరుకుర్తి కుమార్ యాదవ్,తగరం సురేష్,తీగిరెడ్డి నాగార్జున , నందివాడ సత్య న్నారాయణ ,తంగేళ్ల శ్రీనివాస్ ,తుమ్మగుంట రమణమ్మ ,యెర్రా వెంకట నాగదేవి ,మువ్వల మహేష్ ,దేశీలంక భాస్కర్ , అత్తిలి ఈశ్వర్ ,సిద్దాని వెంకట్ ,నిల్లా ప్రసాద్ , కాకరాల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంతో నన్ను రోడ్డున పడేస్తున్నారు

- తల్లితండ్రులే అన్యాయం చేస్తే ఎవరికి చెప్పుకోవాలి..
-న్యాయం చేయాలని జుత్తుక శ్రీను విజ్ఞప్తి




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తనను కన్న తల్లితండ్రులను బాధ్యతగా చూస్తున్నానని, ఇకపై చూస్తానని కూడా భరోసా ఇస్తున్నానని, అయినా సరే లెక్క చేయకుండా సెటిల్ మెంట్ బ్యాచ్‌లతో కలిసి తన కుటుంబంపై దాడి చేసి బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించాలని ప్రయత్నిస్తున్నారని స్థానిక ఆర్యాపురం మూలగొయ్యి సెంటర్‌లో నివాసం ఉంటున్న జుత్తుక శ్రీనివాస్, ఆయన భార్య దేవి ఆవేదన వ్యక్తం చేసారు. తాను పనిచేసి వచ్చిన కష్టార్జితంతో అందరికి ఇల్లు సరిపోవడం లేదనే ఉద్దేశ్యంతో రెండో అంతస్తు నిర్మాణం చేసానని, అదే ఇంట్లో ఇప్పుడు తాను వ్యాపారం చేసుకుంటున్న షాపును, ఉంటున్న ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఇల్లు ఖాళీ చేయమనే హక్కు లేదని హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని, దాని ప్రకారం తాను తన తండ్రికి నిర్వహణ ఖర్చుల నిమిత్తం నెలకు 5 వేల చొప్పున ప్రతీ నెలా ఇస్తున్నానని శ్రీను తెలిపాడు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో శ్రీను మాట్లాడుతూ 2010లో కో ఆపరేటివ్ బ్యాంకులో 4 లక్షల 90 వేలు రుణం తీసుకుని ఇల్లు నిర్మాణం చేసానని, దానికి వడ్డీ కూడా తానే కడుతున్నానని, 2015 నుంచి తనను ఏదో ఒక విధంగా ఇంటి నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని వేధింపులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. తన కుమార్తె దివ్యాంగురాలని ఉన్న పళంగా వెళ్లిపొమ్మంటే ఎక్కడికి పోవాలని అడిగినందుకు గత నెల 20వ తేదీన తల్లితండ్రులు పురమాయించిన సెటిల్ మెంట్ బ్యాచ్ మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో తన భార్యను వివస్త్రను చేసి దౌర్జన్యం చేసారని ఆరోపించాడు. దాడిలో దెబ్బలు తిని తాను బాధపడుతుంతే మేమే వారిని కొట్టామని, తమకు ప్రాణహాని ఉందంటూ తల్లితండ్రులు జుత్తుక అప్పన్న, సత్యవతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని తెలిపారు. వారి నుంచి తమకే ప్రాణహాని ఉందని, ఆ సెటిల్‌మెంట్ బ్యాచ్ ఎప్పుడు తమను ఏం చేస్తుందోనని భయం భయంగా బతుకుతున్నామని వారు తెలిపారు. తన భార్యపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి తనకు చట్టపరంగా న్యాయం చేయాలని, కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా ఇల్లు ఖాళీ చేయించడానికి వచ్చిన సెటిల్ మెంట్ బ్యాచ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.జక్కల పాండవులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్ పుట్టినరోజు వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పరిమి హరి చరణ్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి. గురువారం కొవ్వూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసం నందు అభిమానులు అభిమాన నాయకుడి పుట్టినరోజును ఘనంగా జరిపారు తీన్మార్ డప్పులతో బాణాసంచాను పేల్చి అభిమానులు ఆనందాన్ని చాటు కున్న అభిమానుల ఆనందోత్సవాలు మధ్య పరిమి హరిచరణ్ సతీసమేతంగా కేకులు కట్ చేసి అందరికీ అందించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం లోని పలువురు ప్రముఖులు పాల్గొ ని పర్మిన హరిశ్చంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఈ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం నటరాజన్.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం బాబాజీపేట బికలవచర్ల ఫీడర్ మరమత్తులలో భాగంగా ఈ గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెపిబి నటరాజన్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ శుక్రవారం(నేడు) కోరుకొండ మండలంలోని నరసాపురం సబ్ స్టేషన్ పరిధిలో నరసాపురం, గాదరాడ గ్రామాలకు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం రెండుగంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలన్నారు.

## బుల్లెద్దుపాలెం జనవాణిలో ప్రజా సమస్యల వెల్లువబి బత్తుల



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన “మన ఊరు-మన ఎమ్మెల్యే,పల్లెబాట” కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలు వెల్లువెత్తాయి. గురువారం బుల్లెద్దుపాలెం గ్రామంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ,జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ప్రతీ ఇంటికీ వెళ్లి, ప్రజల యోగక్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు తెలియజేస్తే సంబంధింత అధికారులతో మాట్లాడారు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా శాసనసభ్యులు బత్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య,కంటి శిబిరాలను సందర్శించి, ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. జనవాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెజీషియన్ డా. మనోహరరావు (స్టిక్ మనోహర్)కు కీర్తి పురస్కారం..



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మేజిక్ రంగంలో విశేష కృషిచేస్తున్న రాజమహేంద్రవరానికి చెందిన డాక్టర్ ఎస్ మనోహరరావు (స్టిక్ మనోహర్ ) ప్రతిష్టాత్మక సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాన్ని పొందారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ డాక్టర్ ఎన్టీఆర్ కళామందిరం లో బుధవారం రాత్రి ఘనంగా కీర్తి పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి వి పట్టాభిరామ్ స్మారక కీర్తి పురస్కారాన్నితెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం ఐ ఏ ఎస్. చేతుల మీదుగా పురస్కారం డాక్టర్ ఎస్ మనోహరరావు స్వీకరించారు. సభాధ్యక్షులు తెలుగు విశ్వవిద్యాలయం వి సి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, విశిష్ట అతిధి అశ్విని గ్రూప్ చైర్మన్ బీసీ వి సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి తదితరులు పాల్గొన్నారు. మేజిక్ రంగంలో మెజీషియన్ల జీవితాలపై పరిశోధన చేసి డాక్టరేట్ చేసిన మనోహర రావు అటు ఇంద్రజాల రంగంలోనూ ఇటు న్యాయవాద వృత్తిలో రాణిస్తున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఇప్పటికే పలు అవార్డులు, పురస్కారాలు, సత్కారాలు అందుకున్నప్పటికీ ప్రస్తుతం ప్రతిష్టాత్మక సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాన్ని అందుకోవడం, అది కూడా ఇంద్రజాల రంగంలో దిగ్గజం బీవీ పట్టాభిరామ్ స్మారక కీర్తి పురస్కారం అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పురస్కారం ద్వారా తనకు మరింత బాధ్యతలు పెరిగాయని, తాను తప్పకుండా ఇంద్రజాల రంగానికి మరింత గుర్తింపు తీసుకు రావడానికి కృషి చేస్తానని తెలిపారు. డా. మనోహరరావు కీర్తి పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు మెజీషియన్లు, న్యాయవాదులు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# కోరుకొండ సీఐ సత్యకిశోర్ అవినీతి -పోలీసు శాఖలో కలకలం

- అవినీతి ఆరోపణలతో వీఆర్ బదిలీ..
- రాజకీయ అండతో తాత్కాలిక నిలుపుదల

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో కోరుకొండ సి.ఐగా పనిచేస్తున్న సత్య కిశోర్‌పై అవినీతి ఆరోపణలు రుజువయ్యాయి.దీంతో ఏలూరు రేంజ్ డీఐజీ ఆయనను వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆయన సమీప బంధువు అధికార పార్టీలో సీనియర్ ప్రజా ప్రతినిధి కావడంతో, సత్యకిశోర్ తన రాజకీయ ప్రభావం చూపి ఈ బదిలీని తాత్కాలికంగా నిలిపి వేయించుకున్నట్లు సమాచారం.

**ఎస్సైపై అనవసర బాధ్యత - మరో బలి**

సత్యకిశోర్ అవినీతి, బదిలీ అంశంపై పలు వార్తాపత్రికల్లో ఆధారాలతో వార్తలు వెలువడిన నేపథ్యంలో, ఈ వ్యవహారానికి కోరుకొండ ఎస్సైను బాధ్యుడిని చేస్తూ, ఆయనను కూడా వీఆర్‌కు బదిలీ చేశారు. ఈ సంవత్సరం సత్యకిశోర్ కుట్రలకు బలైన రెండవ ఎస్సైగా కోరుకొండ ఎస్సై పేరు చేరింది. సత్యకిశోర్ ఈ విషయాన్ని తన సిబ్బంది మరియు అనుచరుల వద్ద బహిరంగంగానే గొప్పగా చెప్పుకుంటున్నాడని తెలుస్తోంది. బలైపోయిన ఇద్దరు ఎస్సైలు బీసీ వర్గానికి చెందిన వారే కావడం గమనార్హం.

**పోలీసు శాఖలో కులపెత్తనం ఆరోపణలు**

ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యం పెరుగుతోందన్న ఆరోపణలు ఎక్కువవుతున్నాయి. సత్యకిశోర్ ఘటన దీనికి ఉదాహరణగా నిలుస్తోంది. గతంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ బత్తిన శ్రీనివాసులు, ఏలూరు రేంజ్ డీఐజీ సివి ఆనంద్ నిజాయితీతో పనిచేసినా, ఈ వర్గానికి చెందిన పోలీసు అధికారులు వెలుపల అదే సామాజిక వర్గానికి చెందిన లిటిగెంట్లతో చేతులు కలిపి, నిధులు సమీకరించి, వారిని బదిలీ చేయించాటానికి ప్రయత్నాలు చేశారు. దీని నేపథ్యంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు లిలినిఘా విభాగం రిపోర్టు మేరకు తక్షణ చర్యలు తీసుకుని బాధ్యులను ప్రత్యేక ఉత్తర్వులతో బదిలీ చేశారు.

**వివాదాలకే ప్రసిద్ధి**

సత్యకిశోర్ ఎక్కడ పనిచేసినా సిబ్బంది, ప్రజలతో వివాదాలే ఎక్కువ. ఆయన బాధితులలో ఎక్కువగా బీసీ, ఎస్సీ వర్గాలవారు ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు,జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు కూడా ఆయన “మంచి, చెడు అన్నీ నేనే చూసుకుంటాను, ఎవరినీ లెక్క చేయను” అని ప్రగల్భాలు పలుకుతున్నాడని సమాచారం.

**ప్రజల ఆవేదన - నిజాయితీ అధికారులపై ఒత్తిడి**

ప్రస్తుతం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల నిజాయితీ సంకించాల్సి వచ్చే పరిస్థితి నెలకొంది. సత్యకిశోర్ వంటి అధికారుల కులపెత్తనానికి అడ్డుకట్ట వేయకపోతే, రాబోయే రోజుల్లో పోలీసు శాఖలో ఉపద్రవం మరింత పెరగొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం అవసరం
ప్రజల అభిప్రాయం ప్రకారం,
పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే కళ్ళు తెరిచి, సత్యకిశోర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి.అన్ని కులాలకూ సమన్యాయం జరిగేలా నిజాయితీగా వ్యవహరించడం ద్వారానే పోలీసు శాఖపై



విశ్వాసం నిలబడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# భవిష్యత్తు అవసరాల కోసం ప్రణాళిక రూపకల్పనకు అవసరమైన చర్యలు చేపట్టండి

....అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్...

**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** విశాఖపట్నం – కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (వీకెపీసీపీఐఆర్ యూడీఏ) బృహత్తర ప్రణాళిక తయారీపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కెఎస్. విశ్వనాథ్ ఐఏఎస్ విశాఖపట్నం నుంచి వర్చువల్ గా హాజరయ్యారు. తొలిత వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కెఎస్.విశ్వనాథ్ విశాఖపట్నం – కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు వివరణ, నేపథ్యాన్ని అధికారులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ చట్టం -2016 నిబంధనల ప్రకారం పీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతానికి 30 సంవత్సరాల పర్స్పెక్టివ్ ప్రణాళిక రూపకల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. దీని ప్రకారం విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పెర్స్పెక్టివ్ ప్లాన్-2051, ఆధునికరించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్-2041, డెవలప్మెంట్ ప్లాన్ - 2041 తయారీకి కార్యచరణ ప్రారంభించిందన్నారు. వీకెపీసీపీఐఆర్ యూడీఏకి సంబంధించి విశాఖపట్నం, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో 640 చదరపు కిలోమీటర్ల






విస్తీర్ణంలో 10 మండలాల్లో దీని పరిధి విస్తరించి ఉందని ఆయన వివరించారు. వీకెపీసీపీఐఆర్ యూడీఏకి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా తొలి దశ కింద సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతం అభివృద్ధికి అవసరమైన బృహత్తర ప్రణాళిక రూపకల్పనకు అధికారులు సమయాత్తం కావాలన్నారు. కాకినాడ జిల్లాలో తొండంగి, యు.కొత్తపల్లి, కాకినాడ రూరల్ మండలాల పరిధిలో 15 గ్రామాల్లో వీకెపీసీపీఐఆర్ యూడీఏ ఏరియా పరిధి విస్తరించి ఉందన్నారు. కాకినాడ జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు పనులు పురోగతి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపకల్పనకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రణాళిక తయారికి సంబంధించి ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని వివరాలు సకాలం లో సమార్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె.శ్రీ రమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణబీ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఏ. రమణారెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, సీపీవో పీ.త్రినాథ్, పాడా పీడీ చైత్ర వర్షిణిబీ ఆర్డీటిపి పి నాయుడు, వీకెపీసీపీఐఆర్ యుడీఏ విశాఖపట్నం ప్లానింగ్ అధికారులు కె.పద్మజ, పి.రోహిణి, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి ఎన్.రేవతి, కౌడా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అనుగుణంగా బడి బస్సులు నడపాలి

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** విద్యార్థులకు విద్యాసంస్థల సమయంలో బడి బస్సులో నడపాలని కోరుతూ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో పిడి కె.వి రావు గారికి ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, నగర ఉపాధ్యక్షులు సత్యం సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లాలో తుని, కాకినాడ, ఏలేశ్వరం డిపో పరిధిలో జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో ఆర్టీసీ బస్సులు ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులు కళాశాలకు, విద్యాసంస్థలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నా రు. మన జిల్లాలో ఆర్టీసీ బస్సు అనేక సమస్యలతో విద్యార్థులు చదువుకోవడానికి విద్యాసంస్థలు వెళ్లడం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారు విద్యార్థులు చెయ్యి పెట్టగానే ఆర్టీసీ బస్సులు ఆగుతాయని అనేక సందర్భాల్లో కూడా చెప్పి ఉన్నారు. కానీ మన జిల్లాలో ఆర్టీసీ బస్సులు విద్యార్థులు విద్యాసంస్థల సమయాల్లో వివిధ బస్ స్టాప్ ల వద్ద బస్సులు ఆపడం లేదు. కావున విద్యాసంస్థల సమయంలో బస్సులను బస్ స్టాప్ వద్ద విద్యార్థులు ఉన్న వద్ద



ఆపవలసిందిగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. విద్యా సంస్థల సమయంలో విద్యార్థులు ఉన్న ప్రతి చోట ఆర్టీసీ బస్సులను ఆపాలి. విద్యాసంస్థల సమయంలో అదనపు బస్సులను నడపాలి. వి. కే.రాయపురం, మాధవపట్నం, కరప, వేళంగి, పటవల, తుని డిగ్రీ కళాశాల, అన్నవరం డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆపడం లేదు. ఆయా బస్ పాయింట్ల వద్ద బస్సుల ఆపాలని,తుని నుండి శంఖవరం మీదుగా వేళంగి గతంలో నడిచే బస్సును పున: ప్రారంభించాలి. డిమాండ్ చేశారు.తుని నుండి జనార్ధన్ పట్నం వెళ్లే బస్సు సాయంత్రం 8 గంటల వరకు వెళ్లడం లేదు. దీనివలన అనేకమంది విద్యార్థులు తేటగుంట సెంటర్లో చీకటిలో ఆడపిల్లల సైతం ఉండవలసిన పరిస్థితి ఉంది.కావున బస్సు సమయంలో మార్పు చేయలని,కాకినాడ పిఆర్ డిగ్రీ కళాశాల వద్ద బస్టాప్ ను ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.అన్నవరం సత్యదేవ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ పెట్టలని,అన్నవరం, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం బస్ కాంప్లెక్స్ లో ప్రతినెల బస్సు పాస్ లు ఇవ్వలని ,అయ్యా కాంప్లెక్స్ లో బస్సు పాస్ లు ఇవ్వకపోవడం వల్ల ఒకరోజు టైం కేటాయించి, తుని, కాకినాడ డిపోకు వచ్చి బస్సు పాస్ తీసుకోవాల్సి వస్తుంది అన్నారు.కాకినాడ నుండి జి. మామిడాడ వరకు బడి బస్సు వెయ్యాలి.విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాస్ లు అందించాలి అని డిమాండ్ చేశారు.

## రెచ్చిపోతున్న సింహపురి గ్యాంగ్ లు

**నెల్లూరు :** నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతంగా ఉండేది. పచ్చని పొలాలు.. పెన్నా నీటితో పండే ధాన్యపు సిరులతో కళకళలాడేది. అలాంటి నెల్లూరు ఇటీవల కాలంలో రౌడీషీటర్లకు నిలయంగా మారింది. నెల్లూరు కంటే పొరుగున ఉన్న ఒంగోలులో రౌడీషీటర్లు 1980వ దశకంలో ఎక్కువగా ఉండేవారు. సుపారీ గ్యాంగ్ లు కూడా ఒంగోలులో ఎక్కువగా ఉండేవి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా ఒంగోలు ప్రాంతంలోనే జరిగేవి. కానీ మారుతున్న కాలక్రమంలో ఇప్పుడు ఆ జబ్బు ఒంగోలు నుంచి పక్కనే ఉన్న నెల్లూరుకు అంటుకున్నట్లే కనిపిస్తుంది. నెల్లూరులో రౌడీషీటర్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ సుపారీ గ్యాంగ్ లుగా నెల్లూరోళ్లనే ఎంచుకుంటున్నారు. ఒంగోలు కొద్దిగా శాంతి భద్రతల విషయంలో సరైన దారిలో పయనిస్తుండగా నెల్లూరు మాత్రం గాడి తప్పిందన్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నైకి సమీపంలో ఉన్న నెల్లూరులో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడే వారు ఎక్కువ. అలాగే బంగారు వ్యాపారులు కూడా అధికమే. అనేక మంది కళాకారులకు కూడా నాడు నెల్లూరు నిలయంగా ఉండేది. దివంగత ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అక్కడ జన్మించి తన పాటలతో దేశాన్ని ఉర్రూతలూగించారు. ఇక సినిమా నటులకు కూడా నెల్లూరులో కొరతలేదు. చెన్నై పక్కనే ఉండటంతో ఉపాధి కోసం కూడా యువత ఎక్కువగా అక్కడకు వెళ్లి కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ నెల్లూరులో నేడు రౌడీ గ్యాంగ్ లు పెరిగిపోయాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ రౌడీషీటర్లు చెలరేగిపోతున్నారంటున్నారు. ఇటీవల నెల్లూరు సుపారీ గ్యాంగ్ ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి హత్యలోనూ నెల్లూరు గ్యాంగ్ ప్రమేయం ఉందని అందరికీ తెలిసిందే. అలాగే మలక్ పేట్ లో జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా నెల్లూరోళ్ల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానించారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ హత్యలు జరిగినా నెల్లూరు రౌడీ షీటర్ల ప్రమేయం ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది. అక్కడ శాంతిభద్రతల వైఫల్యంతో పాటు రాజకీయ నాయకుల వైఖరి గతంలో కంటే మార్పు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్, అరుణల వ్యవహారం కూడా నెల్లూరులో కలకలం రేపింది. ఈ ఇద్దరి వెనక రాజకీయ నేతలు, పోలీసు అధికారుల ప్రమేయం ఉందన్న విషయమూ గుర్తించారు. శ్రీకాంత్ పెరోల్ విషయమూ వివాదంగా మారిన నేపథ్యంలో తాజాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని హతమారిస్తే డబ్బులే డబ్బులంటూ రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోలో శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ తో పాటు మరికొందరు అనుచరులున్నారు. దీంతో నెల్లూరు రౌడీషీటర్లకు అడ్డాగా మారిందని పోలీసు రికార్డుల్లోకి కూడా ఎక్కింది. అయితే రౌడీషీటర్లు, రౌడీ మూకలు, సుపారీ గ్యాంగ్ లు పేట్రేగిపోవడానికి ప్రధాన కారణం పోలీసుల వైఫల్యమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## ఛేనేతల కోసం కార్యక్రమం....

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులను ఆఫ్ లైన్, ఆన్ లైన్‌లోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో భాగంగా.. ఏపీలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేయడానికి.. ఆప్కో ద్వారా ఇంటి వద్దకే చేనేత వస్త్రాలు అందించే సదుపాయం తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. ఇందులో భాగంగా ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోచంపల్లి, మంగళగిరి, ధర్మవరం పట్టు చీరలతో పాటుగా ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తులు కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు మంత్రి సవిత వెల్లడించారు. పిల్లలు, మహిళలు, యువత, అన్ని వర్గాలను ఆకర్షించేలా.. ఆప్కో ద్వారా చేనేత, రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందన్న మంత్రి సవిత.. నేత కార్మికులకు సంవత్సరం పొడుగునా ఉపాధి, పని ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## తిరుమలకు సీప్లేన్...

తిరుమల : ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా కీలక చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే సీప్లేన్ సర్వీసులు ప్రారంభించే ఆలోచన చేస్తోంది. ఇప్పటికే విజయవాడ శ్రీశైలం మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అమరావతి, గండికోట, తిరుపతిలో ప్రారంభించేందుకు చర్యలు మొదలయ్యాయి. తిరుపతి కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమమే సీప్లేన్ సర్వీసులు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి శ్రీశైలం రిజర్వాయర్ వరకూ సీప్లేన్ ట్రయల్ రన్ ఇప్పటికే నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావటం మరిన్ని ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తర్వాతి దశలో అమరావతి, తిరుపతి, గండికోట ప్రాంతాలలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు ఏపీ ప్రభుత్వం ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. అందులో అమరావతి, తిరుపతి, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, శ్రీశైలం, రుషికొండ ప్రాంతాలు ఉన్నాయి.అయితే ఈ ఎనిమిదిలో తొలివిడతగా అమరావతి, తిరుపతి, గండికోటలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమరావతి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్, గండికోట రిజర్వాయర్ వద్ద వాటర్ ఏరోడ్రోమ్స్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీస్ ఏర్పాటుపై కీలక అప్ డేట్ వచ్చింది. తిరుపతికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను ఫీడ్ బ్యాక్ హైవేస్ అనే సంస్థ రూపొందిస్తోంది. అక్టోబర్ నాటికి డీపీఆర్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మార్చి 2026 నాటికి ఏరోడ్రోమ్ ఏర్పాటు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఉడాన్ రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఏపీలోని 32 రూట్లను గుర్తించారు. అందులో తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ కూడా ఉంది. సాంకేతిక అంశాల పరిశీలన అనంతరం కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. రేణిగుంట ఎయిర్ పోర్టు సహకారంతో దీనిని నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు గతేడాది విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీప్లేన్ సర్వీస్ ట్రయల్ నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి శ్రీశైలం నుంచి విజయవాడకు చేరుకున్నారు. అయితే ఈ మార్గంలో పూర్తిస్థాయిలో సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

## ..2026 మార్చి వరకు సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైలు సర్వీసులు పొడిగింపు

......ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ,సిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాకినాడ - సికింద్రాబాద్ ల మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలు సర్వీసులను వచ్చే ఏడాది మర్చి వరకు పొడిగించడంతో పాటు అదనంగా మరో ప్రత్యేక రైలు సర్వీస్ ని కేటాయించినట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం కాకినాడలో ఆయన మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజల విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్ కు నడుస్తున్న ప్రత్యేక రైల్వే సర్వీస్ లను మరికొంత కాలం పొడిగించాలని కోరుతూ ఈ ఏడాది జూన్ 19 న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు లేఖ రాయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు ప్రస్తుతం వారానికి మూడు రోజులు కాకినాడ నుండి లింగంపల్లి వరకు నడుస్తున్న ప్రత్యేక రైలు తో పాటు అదనంగా ప్రతి శనివారం కాకినాడ నుండి చర్లపల్లికి ప్రత్యేక రైలు సర్వీస్ ను కేటాయించినట్టు తెలిపారు. ఈ రెండు ప్రత్యేక రైలు సర్వీసులు వచ్చే ఏడాది మార్చి వరకు కొనసాగుతాయన్నారు. దీనికి సంబంధించి రైల్వే శాఖ అధికారుల నుండి సమాచారం వచ్చిందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు

## మహిళా సంఘాల అభివృద్ధితో గ్రామాల అభివృద్ధి

- డి.ఆర్.డి.ఎ. సంచాలకుడు శ్రీనివాస్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళా సంఘాలు అభివృద్ధి చెందితే గ్రామాల అభివృద్ధి సహజంగానే సాధ్యం అవుతుందని కాకినాడ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - వెలుగు పథకం సంచాలకుడు బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు, వృత్తి ఆధారిత శిక్షణలతో మహిళలకు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని వేళంగి, అనువర్తి గ్రామాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - వెలుగు పథకం అధికారుల బృందం గురువారం పర్యటించింది. గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశం అయ్యింది. మహిళల సమస్యలు, అవసరాలు, ఉపాధి అవకాశాలు, తక్షణమే అమలు చేయదగిన పథకాలపై సవివరంగా చర్చించారు. సంఘాల అవసరాలను సమీక్షించి, కుటుంబ ఆదాయాన్ని పెంచే మార్గాలపై పరస్పరం చర్చించారు. ఈ సందర్భంలో సుమారు రూ. 50,000,00 లు వరకు వ్యయం అయ్యే అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా మహిళా సంఘ సభ్యుల జీవన ఉపాధిని మెరుగు పరుచుకునే దిశగా ఆర్థిక సహాయం, శిక్షణా వనరులు, సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని తమ సిబ్బందికి ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా బి.శ్రీనివాస్ మాట్లాడారు. మహిళలు, గ్రామీణ అభివృద్ధిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - వెలుగు పథకం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని" వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ డిపిఎం. విబి.రాయ్, ఫైనాన్స్ డిపిఎం. కేశవ్, శంఖవరం మండల వెలుగు ఏపిఎం. వినకోటి శ్రీనివాస్, సీసీలు రాజబాబు, లత, రమణ, దాసుబాబు, మహిళా సంఘ సభ్యులతోపాటు గ్రామ సంఘాల నాయకామణులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యతపై అవగాహనా సదస్సు.....



**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్** శశికాంత్ నగర్ లో గల ఆదిత్య నర్సింగ్ కాలేజ్ నందు గురువారం ఉదయం నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగనైపుణ్యతపై అవగహనా సదస్సును ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి మరియు డైరెక్టర్ డా. ఎన్. సుగుణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సదస్సులో హైదరాబాద్ డాల్ఫిన్టిక్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ నర్సింగ్ ట్రైనింగ్ సెంటర్ నుండి ట్రైనింగ్ డైరెక్టర్ లక్ష్మీరావు హాజరై నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యతపై చక్కని అవగహన కల్పిస్తూ మన దేశంలో కార్పొరేట్ హాస్పిటల్లో మరియు జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యు.కె., మిడిలీస్ట్ దేశాల హాస్పిటల్స్లో ఉద్యోగాలు సాధించడానికి కావలసిన శిక్షణను తమ సంస్థ ద్వారా అందిస్తామని దానికి సంబంధించిన విధి విధానాలను వివరించారు. ప్రతి విద్యార్థిని యొక్క ఆలోచనలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని వారి భవిష్యత్తుకు మంచి తర్ఫీదునిచ్చి తోడ్పడతామని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ట్రైనింగ్ డైరెక్టర్ లక్ష్మీరావు మరియు ట్రీనిటీ డైరెక్టర్ రిక్కీ గూటమ్, రిటైర్డ్ కర్నల్ డా. ఎస్.బి.రావు, కాకినాడ జి.జి. హెచ్ నర్సింగ్ కాలేజ్ రిటైర్డు ప్రిన్సిపాల్ సుగుణ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ సర్సింగ్ ప్రిన్సిపల్ ఎన్. సంధ్యారాణి మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. చివరిగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి లక్ష్మీరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆర్యవటంలో 5 లక్షలతో వాటర్ ట్యాంక్ మరమ్మతులు పనులు ప్రారంభం

**భూమిపూజ చేసిన వాసంశెట్టి సత్యం**



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో రక్షిత మంచినీరు పథకం (వాటర్ ట్యాంక్) మరమ్మత్తు పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం భూమిపూజ చేశారు. ఈ మేరకు అయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆర్యవటం గ్రామంలో ప్రస్తుతం త్రాగునీరు సరఫరా చేస్తున్న 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో మరమ్మతుల కోసం రూ 5లక్షల మండల పరిషత్ నిధులు కేటాయించారు. ఈమేరకు గురువారం సాయంత్రం పనుల్ని ప్రారంభించిన సత్యం నాణ్యతా పరిమాణాలను పరిశీలించారు.

**స్మార్ట్ కార్డుల పంపిణి**

ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఆర్యవటం గ్రామస్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కే సూరిబాబు, వీఆర్వో రాయుడు, రాష్ట్ర టీడీపీ ఎస్సీసెల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి సోమాలమ్మ, మండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొక్కా రాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు కురుపూడి దొరబాబు, కూటమి నాయకులు చందాల ఆదినారాయణ, కోట తాతబ్బాయి, పెంకె అప్పారావు, హనుమంతు చౌదరి, చంద్రు వీర్రాజు చౌదరి, తాడి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌంట్‌డౌన్..




-మొదటిపేజీ తరువాయి

ఎంత మిగులుతుందనే అంచనాలు వేసుకుంటున్నారు.

**చక్కెర కలిపితే 'ధర' చేదు!**

సహజ, కృత్రిమ చక్కెరలు కలిపిన శీతల పానీయాలు, కృత్రిమ పళ్ల రసాలు, ఇతర పానీయాలను 'హానికర' పదార్థాల కేటగిరీతోపాటు 40శాతం ప్రత్యేక పన్ను రేటులో చేర్చడం గమనార్హం. దీనితో శీతల పానీయాలు, ఐస్ టీలు, కెఫీన్ కలిపిన పానీయాలు, ఎనర్జీ డ్రింకులు వంటివాటి ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. ఇదే కారణంతో కారమెల్ తీపి పదార్థం కలిపిన పాప్‌కార్న్‌ను కూడా 18శాతం పన్ను రేటులో కొనసాగించారు. సాధారణ పాప్‌కార్న్‌పై 5శాతమే పన్ను వేశారు. మరోవైపు చక్కెర కలిపేవే అయినా.. పళ్ల రసాలు, పాల ఆధారిత పానీయాలు, ఐస్ క్రీమ్, పేస్ట్రీలు, సంప్రదాయ మిఠాయిలపై పన్ను రేటును 5శాతానికే పరిమితం చేశారు.

**బీడీలు చవక.. సిగరెట్లపై మోత!**

సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను 40 శాతం ప్రత్యేక పన్ను రేటులోకి చేర్చిన జీఎస్టీ కౌన్సిల్.. బీడీలను మాత్రం 28శాతం నుంచి 18శాతం పన్నురేటుకు మార్చింది. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. బీడీల ధరలు మాత్రం తగ్గే అవకాశం ఉంది. మన దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది బీడీల తయారీపై ఆధారపడి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు.

**ఐస్‌క్రీమ్‌లు మరింత తీపి..**

పాలు, పాల ఉత్పత్తులపై వసూలు చేస్తోన్న జీఎస్టీ అంశం లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఐస్‌క్రీమ్‌ల ధరలు బాగా తగ్గనున్నాయి. ఉత్పత్తిదారు లేదా ఐస్‌క్రీమ్ పార్లర్లు, రిటైల్ దుకాణాల్లో విక్రయించే ఐస్‌క్రీములపై జీఎస్టీని 18% నుంచి 5 శాతానికి తగ్గించారు. ఉదాహరణకు ఓ ఐస్‌క్రీమ్ ధర రూ.100 అయితే 18 శాతం జీఎస్టీ కలిపి రూ.118 అయ్యేది. ఇప్పుడు రూ.105కు తగ్గుతుంది. ఇక నెయ్యి, వెన్న, చీజ్ వంటి వాటిపై ప్రస్తుతం 12% ఉన్న పన్నును ఐదు శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయాలు వినియోగదారులతోపాటు పాడి రైతులకు, డెయిరీ పరిశ్రమకు లబ్ధి చేకూరుస్తాయని కేంద్రం ప్రకటించింది. వెన్న, నెయ్యి, పాలు విక్రయానికి వాడే ఇనుము, స్టీల్, అల్యూమినియం డబ్బాలపై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించడం కూడా డెయిరీ రంగానికి ఊరటనిచ్చే అంశమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**తగ్గనున్న హోటల్ గదుల అద్దెల భారం.. పర్యాటకానికి ఊతం**

రోజుకు రూ.7,500లోపు అద్దె ఉండే హోటల్ గదులపై జీఎస్టీని ప్రభుత్వం 5 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం పర్యాటక రంగానికి ఊతమిస్తుందనే హర్షం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం రూ.వెయ్యి– 7,500 లోపు అద్దె గదులపై 12% జీఎస్టీ ఉంది. తాజా తగ్గింపుతో పర్యాటకులపై అద్దె భారం తగ్గనుంది. ప్రస్తుతం రూ.6వేలు అద్దె అయితే 12% జీఎస్టీ కలిపి రూ.6,720 చెల్లించాలి. అదే సెప్టెంబరు 22 నుంచి రూ.6,300 చెల్లిస్తే చాలు. కాగా, సెప్టెంబరు 22నుంచి రూ.7500 పైబడిన అద్దె ఉండే గదులను 18 శాతం జీఎస్టీ పరిధిలోకి వస్తాయి.

**బిజినెస్ క్లాస్ ఫ్లైట్ టికెట్లు మరింత ప్రియం**

ఈ నెల 22 నుంచి విమానాల్లో ఎకానమీ మినహా బిజినెస్, ఫస్ట్ క్లాస్ టికెట్ల ధరలు పెరగనున్నాయి. ఎకాన మీ టికెట్లపై జీఎస్టీ 5% మార్చలేదు. బిజినెస్, ఫస్ట్ క్లాస్ టికెట్లపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. ఫలితంగా విమానాల్లో సౌకర్యవంతంగా, విలాసవంతంగా ప్రయాణించాలంటే మరింత డబ్బు చెల్లించాల్సిందే. అయితే, ధరలు పెరిగితే ఎకానమీ క్లాస్ టికెట్లకు డిమాండ్ పెరుగుతుందని విమానయాన రంగానికి చెందిన నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**పాప్‌కార్న్ ఓకే.. 'కారమెల్'కు ఎఫెక్ట్**

పాప్‌కార్న్‌పై ఇటీవలి వరకు ఉన్న విమర్శలకు తాజాగా చెక్ పడింది. ఇంతకుముందు పాప్‌కార్న్ విడిగా అమ్మితే 5%, ప్యాక్ చేస్తే 12%, కారమెల్ (తీపి) ఫ్లేవర్ కలిపితే 18% పన్ను ఉండేది. ఇకపై విడిగా, ప్యాక్ చేసినా 5శాతమే పన్ను ఉంటుంది. కారమెల్‌పై మాత్రం 18% పన్ను కొనసాగుతుంది.

**ఫిట్‌నెసకు, అందానికి ఖర్చు తగ్గినట్టే!**

జిమ్‌లు, యోగా కేంద్రాలు, హెల్త్ క్లబ్‌లు, ఫిట్‌నెస్ సెంటర్లు, సెలూన్లు, బార్బర్లు తదితర సేవలపై ఇప్పటివరకు 18శాతం పన్ను ఉండగా.. ఇప్పుడు 5శాతానికి తగ్గించారు. దీనితో ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం, అందం కోసం చేసే ఖర్చు కాస్త తగ్గనుంది.

**ఫుడ్ డెలివరీ మరికొంత భారం!**

స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీతోపాటు బ్లింక్ ఇట్, స్విగ్గీ ఇన్‌స్టా వంటి గ్రోసరీ డెలివరీ సేవలపై కొత్తగా 18% జీఎస్టీ విధించారు. డెలివరీ చార్జీలపై ఈ పన్ను వర్తిస్తుంది. ప్రస్తుతం ఒక్కో జొమాటో ఆర్డర్‌పై రూ.2, స్విగ్గీ ఆర్డర్‌పై రూ.2.6, ఇన్‌స్టామార్ట్ ఆర్డర్‌పై రూ.1 వరకు భారం పడుతుంది.

**రూ.100లోపు సినిమా టికెట్లపై తగ్గిన పన్ను**

సినిమా థియేటర్లలో రూ.100 లోపు ధర ఉండే టికెట్లపై పన్నును 12% నుంచి 5%కు తగ్గించారు. అంటే సింగిల్ స్క్రీన్ థియేటర్లకు ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లోని థియేటర్లలో టికెట్ రేట్లకు ఉపశమనం ఎక్కువగా ఉండనుంది.

**ఐపీఎల్ టికెట్లపై పన్ను మోత**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఇతర గుర్తింపు లేని క్రీడా కార్యక్రమాల టికెట్లపై జీఎస్టీని 28% నుంచి 40 శాతం ప్రత్యేక పన్నురేటులోకి మార్చారు. దీని తో వాటి టికెట్ల ధరలు బాగా పెరుగుతాయి. ఉదాహరణకు రూ.1000 ఐపీఎల్ టికెట్‌పై పన్ను కలిపి రూ.1,400 అవుతుంది. ప్రత్యేకంగా గుర్తించిన క్రీడా కార్యక్రమాలకు 18% జీఎస్టీ కొనసాగనుంది.

**రాష్ట్రపతి బీఎండబ్ల్యూ కారుకు జీఎస్టీ మినహాయింపు**

కేంద్రం రాష్ట్రపతి కోసం కొనుగోలు చేస్తున్న బీఎండబ్ల్యూ 7 సిరీస్ కారుకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు. దీని విలువ సుమారు రూ.3.66 కోట్లు. అత్యాధునిక భద్రత సదుపాయాలు ఉన్న ఈ కారును రాష్ట్రపతి భద్రత కోసం కొనుగోలు చేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు జీఎస్టీ కౌన్సిల్ పేర్కొంది. రాష్ట్రపతి ప్రస్తుతం మెర్సిడెస్ బెంజ్ ఎస్600 పుల్‌మన్ లిమోజిన్ వాడుతున్నారు.

# ఈఎంఐ.. విలాసమే.. విలాపమై!




జెన్ జీ, మిలేనియల్స్‌లో పెరుగుతున్న రుణాలు అందుబాటులో ఎన్‌బీఎఫ్‌సీలు, లోన్ యాప్‌లు కొనేముందు 3 ప్రశ్నలు వేసుకుంటే మంచిది అప్పు భవిష్యత్తుకు ముప్పు అంటున్న నిపుణులు

'అప్పు'డే తెల్లారిందా.. పాత సినిమాలో ఒక డైలాగ్. మిలేనియల్స్ (1981%–%96 మధ్య పుట్టినవారు).. జెన్ జీ (1997%–%2012 మధ్య జన్మించినవారు).. పరిస్థితి ఇలాగే ఉంది. అనవసరా లు, విలాసాల కోసం విపరీతంగా అప్పులు చేసేస్తున్నారు. లోన్‌యాప్‌లు.. సులభ వాయిదాలు.. వారిని 'ఈజీగా' అప్పుల బాట పట్టేలా చేస్తున్నాయి. 'అప్పు చేయడం రోగం.. తీర్చకపోవడం ప్రమాదకరం అనేది గుర్తించకపోతే సమస్యలు తప్పవు' అంటున్నారు నిపుణులు.

క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ 'ట్రాన్స్ యూనియన్ సిబిల్' ప్రకారం.. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో వ్యక్తిగతంగా రుణాలు తీసుకున్న వారు (యునిక్ ఇండివిడ్యువల్ బారోవర్స్) 28 కోట్ల మంది. ఆర్బీఐ లెక్కల ప్రకారం.. వ్యక్తిగత రుణాలు లేదా వ్యాపారం కోసం లేదా ఇతర అవసరాల కోసం రుణాలు తీసుకునేవారి సంఖ్యతోపాటు, తీసుకునే మొత్తం కూడా పెరిగింది. 2018 మార్చి నాటికి తలసరి రుణం రూ.3.41 లక్షలు ఉంటే 2023 మార్చికి రూ.3.8 లక్షలకు, 2025 మార్చి నాటికి రూ.4.77 లక్షలకు పెరిగింది.

**కనీసం 3 రుణాలతో..**

ఫిన్‌టెక్ సంస్థల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ) చిన్నచిన్న మొత్తాల్లో ఇచ్చే రుణాలను జెన్ జీ, మిలేనియల్స్ ఎక్కువగా తీసుకుంటున్నారు. రూ.50వేల కంటే తక్కువ రుణాల్లో.. ఈ సంస్థలు ఇచ్చినవే 84.3 శాతం. ముఖ్యంగా ఇలా రుణం తీసుకుంటున్నవారిలో సుమారు 10 శాతం మంది సమయానికి చెల్లించడం లేదట. మరీ ముఖ్యంగా.. గత త్రైమాసికంలో ఇలా రుణం తీసుకున్నవారిలో 66 శాతానికిపైగా అప్పటికే కనీసం 3 రుణాలు తీసుకుని ఉన్నారని ఆర్బీఐ చెబుతోంది.

**అనవసర ఖర్చులకు 29 శాతం**

'భారత్ ఎలా ఖర్చు చేస్తోంది: వినియోగదారుల వ్యయాల తీరుతెన్నులపై లోతైన అధ్యయనం' పేరుతో కన్సల్టింగ్, ఫైనాన్షియల్ అడ్వైజరీ సేవల్లో ఉన్న పీడబ్ల్యూసీ ఇండియా సహకారంతో ఫిన్స్ టెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ పర్ఫియోస్ ఇటీవల ఒక నివేదికను రూపొందించింది. 30 లక్షల మంది టెక్%–%ఫస్ట్ వినియోగదారుల లావాదేవీల సమాచారాన్ని, వారు చేసే ఖర్చులను పరిశీలించింది.

ప్రజలు చేసే మొత్తం వ్యయంలో హంగులు, ఆర్భాటాలు వంటి అనవసర ఖర్చులకు చేసేది 29 శాతం ఉంటోంది. ఈ ఖర్చుల్లో 62 శాతం కంటే ఎక్కువ ఫ్యాషన్, వ్యక్తిగత సంరక్షణ వస్తువుల షాపింగ్‌కు చేస్తున్నారు.

తప్పనిసరి ఖర్చులకు చేసే వ్యయం 39% కాగా, అవసరాలకు 32% ఖర్చు చేస్తున్నారు.

అన్ని నగరాల్లోనూ వ్యక్తులు తమ ఆదాయంలో 33 శాతానికి పైగా నెల వాయిదాల (ఈఎంఐ) చెల్లింపులకు కేటాయిస్తున్నారు.

**ఈఎంఐ.. ఆదాయాన్ని మింగేస్తూ**

నెల వాయిదాలు (ఈఎంఐలు).. చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కానీ, దీర్ఘకాలంలో ప్రమాదకరమైనవి. ఎప్పుడు ఎంత ఖర్చు పెడుతున్నామో తెలీదు. – ఇందులోని మరో ముఖ్యమైన విషయం. ఈఎంఐల మాటున ఉండే వడ్డీ.

ఒకేసారి చెల్లించకుండా భవిష్యత్తులో చెల్లించడం వల్ల.. భవిష్యత్తు లక్ష్యాలు, ఖర్చులు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురిస్తుంది.

ఉద్యోగం పోయినా.. తక్కువ జీతం వచ్చే ఉద్యోగా నికి మారినా.. ఏదైనా అనారోగ్య సమస్యలాంటిది వచ్చి ఆర్థిక అత్యవసర పరిస్థితి వచ్చినా.. ఈఎంఐలు గుదిబండలా మారతాయి. ఒకటికి మించి ఈఎంఐలు ఉంటే ప్రతినెలా తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది.

**జీరో కాస్ట్ ఈఎంఐ**

చాలామంది 'జీరో కాస్ట్ ఈఎంఐ' ఉందిగా అని ఈ మధ్య విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. పేరుకే జీరోకానీ, ఇది కూడా ఖరీదైనదే.

చాలా సందర్భాల్లో ఆయా కంపెనీలు / వేదికలు ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తాయి.

ఈ లావాదేవీ జరిగిన తరువాత.. ఒకవేళ మనకు ఏదో విధంగా డబ్బు చేతికి అంది ఆ అప్పు తీర్చేద్దామంటే కుదరదు. ముందస్తు చెల్లింపులమీద చార్జీ ఉంటుంది. మామూలు ఈఎంఐలానే, ఏదైనా ఒక్క నెలలో చెల్లింపు చేయలేకపోయినా.. ఆలస్యంగా చేసినా.. మొత్తం బకాయిపై వడ్డీ చెల్లించాలి. అలాగే ఆ రుణం తీసుకున్నప్పటి నుంచి జరిపే అలాంటి అన్ని లావాదేవీలపైనా వడ్డీ చెల్లించాలి. ఇలాంటి రకరకాల చార్జీల భారం పడుతుంది.

ఆలస్యంగా చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్‌పైనా ప్రభావం పడుతుంది.

**ఏమిటి పరిష్కారం?**

ఏది కొనాలని అనిపించినా.. ఒక 10 నిమిషాల పాటు ఆలోచించాలి. మూడు ప్రశ్నలు వేసుకోవాలి.

ఇది అత్యవసరమా? లేక విలాసం కోసం కొంటున్నానా?

దీనిపై చేస్తున్న ఖర్చు నెలవారీ బడ్జెట్‌ను ఎలా ప్రభావితం చేస్తుంది?

ఇది లేకుండా నేను ఉండలేనా?

ఈ ప్రశ్నలకు మీ మనసు చెప్పే సమాధానాలతో మీరు సంతృప్తి చెందాక కొనుగోలు చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకోండి.

వస్తువుల్లో కాకుండా మనుషుల్లో.. అనుబంధాలు, ఆప్యాయతలు, స్నేహాలలో ఆనందాన్ని వెతుక్కోవడం మొదలుపెట్టండి. అంతిమంగా.. అప్పు లేదా ఈఎంఐలు మీ జీవితాన్ని శాసించకుండా చూసుకోండి. ఆనందం, విలాసం కావాల్సిందే.. కానీ, దాని కోసం మీ ఆర్థిక హద్దులు దాటకండి.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా ఇతరులను చూసి నిర్ణయాలు తీసుకోకండి.

**ఈఎంఐ.. తత్వం అర్థమై..**

ఈఎంఐల తత్వం తెలిసిన వాళ్లు వీటికి కొత్త రూపాలు ఇచ్చారు. అవి..

ఎండింగ్ మై ఇన్‌కమ్ లేదా ఎంప్టీయింగ్ మై ఇన్‌కమ్ లేదా ఈటింగ్ మై ఇన్‌కమ్ (నా ఆదాయాన్ని తినేస్తోంది) ఎవ్రీ మంత్ అయామ్ బ్రోక్ (ప్రతినెలా నన్ను ఏడిపిస్తోంది) ఎక్స్‌క్యూజ్ మై ఇగ్నోరెన్స్ (నా అజ్ఞానాన్ని మన్నించు) ఎండ్‌లెస్ మంత్లీ ఇన్‌కన్వీనియన్స్ (అంతులేని నెలవారీ అసౌకర్యం) ఎవ్రీ మంత్ ఇంటరప్టెడ్ (ప్రతినెలా అంతరాయం)

ఎవ్రీ మంత్ ఇన్ డెటెడ్ (ప్రతినెలా అప్పులు)

## 'దేశ ప్రజల దుర్భర జీవితానికి కాంగ్రెస్సే కారణం'

న్యూఢిల్లీ

యూపీఏ హయాంలో ప్రజలపై పన్నుల భారం ఎక్కువగా ప్రధాని మోదీ అన్నారు. సామాన్యులపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేలా జీఎస్టీ రేట్ల స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఈ తరుణంలో కొత్త జీఎస్టీ స్లాబ్‌లపై ప్రధాని మోదీ స్పందించారు.

జీఎస్టీ స్లాబ్ సంస్కరణలతో అందరికి ప్రయోజనం.దేశ చరిత్రలో ఇదో మైలురాయి. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. నిత్యవసర వస్తువులు తగ్గుతాయి. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరం. యూపీఏ హయాంలోనే అధిక పన్నులు. గతంతో పన్నుల రూపంలో కాంగ్రెస్ నేతలు దోచుకున్నారు. దేశ చరిత్రలో ఇదొకమైలురాయి. దేశ ప్రజల దుర్భర జీవితానికి కాంగ్రెస్సే కారణం. జీఎస్టీ స్లాబుల సవరణలతో జీఎస్టీ సంస్కరణలతో దివాళి గిఫ్ట్ ఇచ్చాం అని అన్నారు.

వస్తు–సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ (%ఛీఖీవఅఎతీఖ వీశీఐఱ%).. పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు.

"కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది.

హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలి" అని పిలుపునిచ్చారు.

## మోదీ బ్రహ్మాస్త్రం జీఎస్టీ

న్యూఢిల్లీ

సామాన్యులకు ఊరటనిచ్చేలా జీఎస్టీ రేట్లను సవరిస్తూ జీఎస్టీ కౌన్సిల్ చేసిన ప్రకటన ప్రధాని మోదీ వేసిన బ్రహ్మాస్త్రమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కేంద్రంతోపాటు రాష్ట్రాలపై అదనపు భా రం పడుతున్నా.. కేంద్రం, ప్రధాని మోదీ రాజకీయంగా లబ్ధి పొందనున్నారని చెబుతున్నారు. దీపావళికి ముందే బిహార్ ఎన్నికల షెడ్యూల్ వెలువడనుండడంతో జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయాన్ని ముందుగానే ప్రకటించారని, దీంతో ప్రతిపక్షాలన్నీ ఒక్కసారిగా ఆత్మరక్షణలో పడ్డాయంటున్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని, తమకు నష్టపరిహారం చెల్లించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలు తొలుత నిర్ణయించాయి. కానీ, జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రకటన తర్వాత వెనక్కు తగ్గాయి. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సహా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నేతలు తొలుత విడుదల చేసిన పత్రికా ప్రకటనలను వెనక్కి తీసుకుని సవరించిన ప్రకటనలను విడుదల చేయడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ మంత్రి భట్టి విక్రమార్కతోపాటు తమిళనాడు ఆర్థిక శాఖ మంత్రి తంగం తెన్నెరసు జీఎస్టీ తగ్గింపును స్వాగతించారు. ఇక, గత బడ్జెట్‌లో ఆదాయ పన్నును తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న తర్వాత జీఎస్టీ రేట్లపై కోత విధించడం కేంద్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన రెండో అతి పెద్ద బహుమతి అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. రానున్న బిహార్, పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో జీఎస్టీ అంశం బీజేపీకి బాగా కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు.

## అయోధ్య రామాలయానికి హైటెక్ భద్రత!


ఇంటర్నెట్ డెస్క్

ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయానికి హైటెక్ సెక్యూరిటీ ఏర్పాటు చేయనున్నారు. ఆలయంలో భద్రత ఏర్పాట్లను సమీక్షించేందుకు జిల్లా మేజిస్ట్రేట్, ఎస్పీ తదితర ఉన్నతాధికారులతో కూడిన సెక్యూరిటీ కమిటీ నేడు సమావేశమైంది. హైటెక్ భద్రతా పరికరాల ఆవశ్యకతను వివరిస్తూ రూపొందించిన ప్రతిపాదనలను ఈ సందర్భంగా ఖరారు చేశారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపుతామని జిల్లా మేజిస్ట్రేట్ నిఖిల్ టికారం ఫండే తెలిపారు.

ఆలయ నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నందున.. భద్రతకు సంబంధించి కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయని ఫండే వెల్లడించారు. వాటిని పరిష్కరించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రామజన్మభూమి చాలాకాలంగా ఉగ్రవాదుల టార్గెటెడ్ లిస్టులో ఉందని, ఒకవేళ ఏదైనా అనుకోని ఘటన చోటుచేసుకుంటే తిప్పికొట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని ఎస్పీ బీసీ దుబే చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో తనిఖీలు చేపట్టడంతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న ఆలయ పనులను సమీక్షించారు.

## లబ్ధిని వినియోగదారులకు అందించండి

న్యూఢిల్లీ




వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు లబ్ధిని పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని పరిశ్రమ వర్గాలకు పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే అతిపెద్ద పన్ను సంస్కరణ అని మంత్రి పేర్కొన్నారు. దీన్ని 'గేమ్ చేంజర్'గా అభివర్ణించారు. 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ఈ సంస్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దాదాపు అన్ని రంగాల్లో డిమాండ్ పెరుగుతుందన్నారు. ఫలితంగా పెట్టుబడులు పెరుగుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని గోయల్ చెప్పారు. స్వదేశీ వస్తువుల విక్రయాలను భారీగా ప్రోత్సహించా లని పరిశ్రమ వర్గాలను కోరారు. గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గోయల్ మాట్లాడారు

# చల్ల నీళ్లు తాగితే బరువు పెరుగుతారా?



వేసవి కాలంలో చల్లని నీరు తాగడం వల్ల బరువు పెరుగుతారనే నమ్మకం చాలామందిలో ఉంది. ఈ అపోహను ముంబైకి చెందిన ప్రముఖ పోషకాహార నిపుణురాలు అమితా గాద్రే ఖండించారు. నీరు ఏ ఉష్ణోగ్రతలో ఉన్నా దానికి కేలరీలు ఉండవు కాబట్టి శరీర బరువును ప్రభావితం చేయదని ఆమె స్పష్టం చేశారు. సరైన పద్ధతిలో నీరు తాగడం ఆరోగ్యానికి చాలా అవసరం, కానీ నీరు వేడిగా ఉందా, చల్లగా ఉందా అన్న విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆమె చెప్పారు. శరీరంలోని ప్రతి వ్యవస్థ సరిగా పనిచేయడానికి నీరు కీలకం. నీరు కణాలకు పోషకాలను ఆక్సిజన్‌ను చేరవేయడానికి, మూత్రాశయం నుండి బ్యాక్టీరియాను బయటకు పంపడానికి, జీర్ణక్రియ సజావుగా సాగడానికి, రక్తపోటును నిర్వహించడానికి, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి దోహదపడుతుంది. రోజుకు ఎంత నీరు తాగాలనేది వ్యక్తి జీవనశైలి, వారు నివసించే ప్రాంత వాతావరణం, ఆరోగ్య పరిస్థితులు, శారీరక శ్రమ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తులు రోజుకు 6 నుంచి 8 గ్లాసుల ద్రవ పదార్థాలు తీసుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. చల్లటి నీరు తాగితే బరువు పెరుగుతారనే వాదనకు శాస్త్రీయ ఆధారం లేదు. నిజానికి నీటి ఉష్ణోగ్రత బరువుపై ఎలాంటి ప్రభావం చూపదు. నీరు తక్కువగా తాగితే శరీరం డీహైడ్రేషన్కు గురై అలసట, బలహీనతలకు కారణమవుతుంది. ఇది జీవక్రియలను నెమ్మదిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు లేదా బరువును నియంత్రణలో ఉంచుకోవాలనుకునేవారు సరిపడా నీరు తాగడంపై దృష్టి పెట్టాలి. అప్పుడే జీవక్రియలు మెరుగై, శరీరం సరైన రీతిలో పనిచేస్తుంది. వేడి నీరు తాగితే బరువు తగ్గుతారనే మరొక అపోహ కూడా ప్రచారంలో ఉంది. నీటి ఉష్ణోగ్రతలో ఎలాంటి తేడా బరువును ప్రభావితం చేయదని నిపుణులు పునరుద్ఘాటించారు. శరీరానికి అవసరమైనంత నీరు తీసుకోవడమే ఆరోగ్యానికి మంచిది. ఈ అపోహలు నిజం కాదని తెలుసుకుని, సంకోచం లేకుండా మీకు నచ్చిన ఉష్ణోగ్రతలో నీరు తాగవచ్చు.


# ఖర్జూరాలు ఎలా తీసుకుంటే మంచిది..



ఖర్జూరాలు గొప్ప పోషక విలువలు కలిగిన అద్భుత పండు. ఎడారి దేశాలతోపాటు అనేక ప్రదేశాలలో ఖర్జూరాలకు విశిష్ట ఆదరణ ఉంది. సహజ తీపి కలిగిన ఈ పండు ప్రకృతి అందించిన ప్రసాదం అనే చెప్పాలి. ఉదయం పూట ఖర్జూరం తినడం శరీరానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు. కానీ ఎండిన ఖర్జూరాలు మంచివా లేదా నీటిలో నానబెట్టిన ఖర్జూరాలు శరీరానికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయా? అనే సందేహం ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఎండిన ఖర్జూరాలలో సహజ చక్కెర, అలాగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల త్వరగా శక్తి లభిస్తుంది. అందువల్ల అలసట నుంచి వేగంగా ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుంది. శరీరం బలహీనంగా ఉన్నప్పుడు దీనిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో ఎండిన ఖర్జూరాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. ఎండిన ఖర్జూరంలో ఇనుము, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది. అయితే ఎండిన ఖర్జూరాలు గట్టిగా ఉంటాయి. తినడానికి కష్టంగా ఉంటాయి. ఎక్కువగా తినడం వల్ల గ్యాస్ లేదా మలబద్ధకం ప్రమాదం పెరుగుతుంది. ఎండిన ఖర్జూరాలను నీటిలో లేదా పాలలో కొన్ని గంటలు నానబెట్టినట్లయితే సులభంగా జీర్ణమవుతాయి. నానబెట్టిన ఖర్జూరాలు కొంతవరకు సాధారణ స్థాయిలో సహజ చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులకు సాపేక్షంగా సురక్షితమైనవి. నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఖర్జూర పండ్లను తినడం వల్ల శరీరం పోషకాలను వేగంగా గ్రహించడంలో సహాయపడుతుంది. గుండెల్లో మంట, గ్యాస్, జీర్ణ సమస్యలు ఉన్నవారికి నానబెట్టిన ఖర్జూరాలు మరింత అనుకూలంగా ఉంటాయి. ఇంతకీ ఏది మంచిది? తక్షణ శక్తికి, శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవాలనుకునే వారికి ఎండిన ఖర్జూరాలు తినడం మంచిది. అవి సులభంగా జీర్ణం కావాలంటే నానబెట్టిన ఖర్జూరాలను ఎంచుకోవచ్చు. ఎండిన, నానబెట్టిన ఖర్జూరాలు రెండూ వేర్వేరు ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నిర్దిష్టంగా శరీరానికి ఏది మంచిది అనేది చాలావరకు వయస్సు, శారీరక స్థితి, అవసరాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, శీతాకాలంలో జీర్ణ సమస్యల కోసం ఎండిన, నానబెట్టిన రెండు రకాల ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడం మంచిది. అప్పుడే ఖర్జూరాల నిజమైన శక్తి లభిస్తుందని నిపుణులు అంటున్నారు.

# ఈ నొప్పులను లైట్ తీసుకుంటున్నారా?

సాధారణంగా ఒత్తిడి, నిద్రలేమి, లేదా అలసట వల్ల తలనొప్పి వస్తుంది. కానీ తరచుగా వచ్చే లేదా తీవ్రమైన తలనొప్పి మైగ్రేన్‌లు, అధిక రక్తపోటు లేదా నరాల సమస్యలకు సూచన కావచ్చు.తలనొప్పితో పాటు వాంతులు, కళ్లు తిరగడం, లేదా కాంతిని చూడలేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఛాతీ నొప్పి: ఛాతీ నొప్పిని చాలామంది గ్యాస్ లేదా అజీర్ణంగా పొరబడుతుంటారు. అయితే నిరంతరంగా ఉండే ఛాతీ నొప్పి లేదా ఒత్తిడి గుండెపోటు లేదా గుండె రక్తనాళాల వ్యాధికి ప్రారంభ లక్షణం కావచ్చు. నొప్పి ఎడమ చేయి, భుజం లేదా దవడ వరకు వ్యాపిస్తే ఇది గుండె సమస్యలకు తీవ్రమైన సంకేతం. కడుపు, నడుము నొప్పి: మహిళల్లో తరచుగా వచ్చే కడుపు లేదా నడుము నొప్పి మూత్రపిండాల్లో రాళ్లు, అల్సర్, కాలేయ వ్యాధులు లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి సమస్యలను సూచించవచ్చు. ఉబ్బరం, ఆకలి లేకపోవడం లేదా మూత్రవిసర్జన సమయంలో మంట ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. కీళ్ల-ఎముకల నొప్పి: కీళ్లలో లేదా ఎముకలలో నిరంతరంగా నొప్పి ఉంటే అది ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ లేదా విటమిన్ డి, కాల్షియం లోపానికి లక్షణం కావచ్చు. రుతువిరతి తర్వాత మహిళల్లో ఈ సమస్య సాధారణం. కీళ్లు ఎప్పుడూ బిగుసుకుపోయినట్టుగా లేదా ఒత్తిడిగా అనిపిస్తే తక్షణమే వైద్య సలహా తీసుకోవాలి. కళ్ళు - వెన్నునొప్పి: కళ్లలో నొప్పి లేదా మంటగా అనిపిస్తే అది గ్లాకోమా లేదా కంటి బలహీనతకు సంకేతం కావచ్చు. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వెన్నునొప్పి వస్తుంది. కానీ విశ్రాంతి తర్వాత కూడా నొప్పి తగ్గకపోతే వెన్నెముక లేదా ఎముకల బలహీనతకు సూచన కావచ్చు.



# షుగర్ ఉన్నవారు.. పండ్ల రసం తాగితే ఏమవుతుంది?

ప్రస్తుతం మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణాలు ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచుకోకపోతే ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులు తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పండ్ల రసాలు ఆరోగ్యానికి మంచివని చాలామంది భావిస్తారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ముఖ్యంగా షాపుల్లో కొనే ప్యాకేజ్డ్ జ్యూస్‌లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరం. ఈ ప్యాకేజ్డ్ జ్యూస్‌లలో అధిక స్థాయిలో చక్కెర ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. అంతేకాకుండా వాటిలో అవసరమైన పోషకాలు తక్కువగా ఉంటాయి. అందుకే వీటిని శీతల పానీయాల మాదిరిగానే హానికరం అని చెబుతున్నారు. పండ్ల రసంలో సహజ చక్కెరలు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉన్నప్పటికీ, వాటిని రసంగా మార్చే ప్రక్రియలో ఫైబర్ కోల్పోతాయి. ఫైబర్ లేకపోవడం వల్ల చక్కెర శరీరం ద్వారా త్వరగా శోషించబడుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది. మితంగా తీసుకోవాలి: ఇంట్లో చక్కెర కలపకుండా తయారు చేసుకున్న రసాలను కూడా చాలా తక్కువ మోతాదులో తీసుకోవాలి. పండ్లను నేరుగా తినడం మేలు: పండ్లను జ్యూస్ రూపంలో కాకుండా నేరుగా తినడం మంచిది. ఎందుకంటే పండ్లలో ఉండే ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ప్యాకేజ్డ్ జ్యూస్‌లు మానుకోండి: బయట దొరికే ప్యాకేజ్డ్ జ్యూస్‌లు లేదా పానీయాలను పూర్తిగా నివారించడం ఉత్తమం. ఎందుకంటే వాటిలో చక్కెర శాతం అధికంగా ఉంటుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహారంలో జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలరు. అందుకే, పండ్ల రసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.



# లివర్ ఆరోగ్యానికి బెస్ట్ డీటాక్స్ డ్రింక్స్!



గోరువెచ్చని నీటిలో నిమ్మకాయను పిండుకొని త్రాగడం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సులభమైన మార్గం. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, పిత్తాన్ని ఉత్పత్తి చేయడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు త్రాగడం వల్ల కాలేయ నిర్విషీకరణతో పాటు మీ జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. గ్రీన్ టీ: గ్రీన్ టీలో కాటెచిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది కాలేయ కణాలను రక్షిస్తుంది. దీన్ని రోజూ తీసుకుంటే, కాలేయ ఎంజైమ్‌లు బాగా పనిచేస్తాయి అలాగే ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకుంటుంది. బీట్‌రూట్ రసం: తాజా బీట్‌రూట్ రసం వారానికి రెండు-మూడు సార్లు తాగడం వల్ల మీ కాలేయం బలపడుతుంది. అలాగే పేగు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కాలేయం, పేగులు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి. కాబట్టి బీట్‌రూట్ రసం ఈ రెండింటికీ ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపు టీ: పసుపుతో తయారుచేసిన టీ కాలేయానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే కర్కుమిన్ అనే మూలకం కాలేయం వాపును తగ్గిస్తుంది. అలాగే ఇది యాంటీఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. పసుపు కాలేయం పిత్తాన్ని ఉత్పత్తి చేయడానికి, చెడు కణాలను రిపేర్ చేయడానికి సహాయపడుతుంది. అలాగే హానికరమైన పదార్థాల నుండి కాలేయాన్ని రక్షిస్తుంది. అల్లం-పుదీనా నీరు: అల్లం, పుదీనాను మరిగించి తయారు చేసిన ఈ పానీయం ఆరోగ్యానికి అనేక రకాలుగా ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ఉండే అల్లం కాలేయ వాపును తగ్గిస్తుంది. పుదీనా జీర్ణక్రియ, పిత్త ఉత్పత్తికి సహాయపడుతుంది. అలాగే ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల ఇవి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి.

# లివర్ సమస్యలున్న వారు పసుపు తినొచ్చా?




కాలేయం మన శరీరంలోని అతిపెద్ద అంతర్గత అవయవం.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఇది శరీరం నుండి విష పదార్థాలను తొలగిస్తుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది.. శక్తిని ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. ఇది రక్త పరిమాణం, ప్రోటీన్ స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. కాలేయం దెబ్బతినడం అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. అధికంగా మద్యం సేవించడం, జంక్ ఫుడ్, నూనె - కారంగా ఉండే ఆహారం, ఊబకాయం, హెపటైటిస్ వైరస్, దీర్ఘకాలిక మందుల వాడకం, హార్మోన్ల అసమతుల్యత అన్నీ కూడా కాలేయ సమస్యలను పెంచుతాయి. దీనితో పాటు, తగినంత నిద్ర లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి తప్పుడు జీవనశైలి అలవాట్లు కూడా కాలేయాన్ని బలహీనపరుస్తాయి. కాలేయం సరైన జాగ్రత్త తీసుకోకపోతే, ఈ అవయవం క్రమంగా ప్రభావితమవుతుంది.. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక్కోసారి అత్యవసర పరిస్థితికి కూడా దారితీయొచ్చు.. కాలేయం దెబ్బతినడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయి. అత్యంత సాధారణ సమస్యలు ఫ్యాటీ లివర్, కామెర్లు, హెపటైటిస్, సిర్రోసిస్, లివర్ ఫెయిల్యూర్.. ఫ్యాటీ లివర్‌లో, లివర్ కణాలలో కొవ్వు పేరుకుపోతుంది.. ఇది దాని పనితీరును ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. కాలేయానికి వాపు, నష్టం కలిగిస్తుంది. లివర్ సిర్రోసిస్‌లో, ఆరోగ్యకరమైన కణాలు ప్రభావితమవుతాయి. ఈ వ్యాధులు అలసట, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, చర్మం - కళ్ళు పసుపు రంగులోకి మారడం, వాపు, జీర్ణ సమస్యలు వంటి సమస్యలను కలిగిస్తాయి. తీవ్రమైన లివర్ దెబ్బతిన్న సందర్భంలో, శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోతాయి. ఇది మెదడు - ఇతర అవయవాలను ప్రభావితం చేస్తుంది.

## బిజినెస్

# బంగారం ధరలకు రెక్కలు

### రియల్-టైమ్ షాపింగ్ కోసం ఏఐ- పవర్డ్ లెన్స్ లైవ్‌ను లాంచ్ చేసిన అమెజాన్



ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సరికొత్త ఫీచర్‌ను అందుబాటులో తీసుకొచ్చింది. దీని ద్వారా కస్టమర్లు మరింత సౌకర్యవంతంగా, సులభం గా షాపింగ్ చేసేందుకు వీలవుతుం దని అమెజాన్ చెబుతోంది. లెన్స్‌లైవ్ పేరుతో ప్రారంభించిన ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు తమ చుట్టూ ఉన్న వస్తువులను స్కాన్ చేసి అమెజాన్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. ఇది గూగుల్ లెన్స్ మాదిరిగానే ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ఫీచర్‌ను అమెరికాలోని 10 లక్షలకు పైగా ఐఓఎస్ కస్టమర్లకు అనుమతిచ్చింది. త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుందని అమెజాన్ వెల్లడించింది. ఈ ఫీచర్‌ను ఉపయోగించి అమెజాన్ ద్వారా కెమెరా స్క్రీన్‌పై కనిపించే వస్తువులను స్కాన్ చేయవచ్చు. అనంతరం ఆ వస్తువుకు మ్యాచింగ్ ఉన్న ఉత్పత్తులను ఎంపిక చేసుకోవచ్చు. లెన్స్‌లైవ్ ద్వారా కెమెరాలో కనిపించే వస్తువుపై ట్యాప్ చేయడం ద్వారా ఫోకస్ అవుతుందని, దాన్ని షాపింగ్ బాస్కెట్‌లోకి సేవ్ చేసే ఆప్షన్లు కనిపిస్తాయి. ఈ ఫీచర్ అమెజాన్ తన ఏఐ అసిస్టెంట్ రుఫుసును కూడా వాడుకునే సౌకర్యం కల్పిస్తోంది. ఏదైనా ఉత్పత్తిని సెర్చ్ చేసే సమయంలో సమాచారం, ఇంటరాక్టివ్ కోసం ఇది పనిచేస్తుంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్(ఏడబ్ల్యూఎస్) టెక్నాలజీ ఆధారంగా పనిచేయనుంది.

### ఊపందుకున్న భారత స్టాక్ మార్కెట్లు



బుధవారం భారత స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి, జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ప్రారంభం కావడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ గణనీయంగా పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్ 409.83 పాయింట్లు ఎగసి 80,567.71 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 135.45 పాయింట్ల లాభంతో 24,715.05 వద్ద ముగిసింది. అనుకూలమైన విధాన నిర్ణయాలపై ఆశలు, ముఖ్య రంగాలను ఉత్తేజపరిచి, మొత్తం మార్కెట్ లాభాలకు దోహదపడ్డాయి. మెటల్ రంగ షేర్లు ఈ ర్యాలీకి నాయకత్వం వహించాయి, టాటా స్టీల్, హిందాల్కో, మరియు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి కంపెనీలు నిఫ్టీలో అగ్రగామిగా నిలిచాయి. పారిశ్రామిక మరియు కమోడిటీ ఆధారిత రంగాలపై మార్కెట్ విశ్వాసాన్ని ఈ షేర్ల బలమైన ప్రదర్శన స్పష్టం చేసింది. జీఎస్టీ కౌన్సిల్ చర్చలు ఆర్థిక కార్యకలాపాలను మరింత ఉత్తేజపరిచే సంస్కరణలను తీసుకురావచ్చనే అంచనాలతో ఇన్వెస్టర్లు సానుకూలంగా స్పందించారు. అయితే, అన్ని షేర్లూ ఈ లాభాల్లో భాగం కాలేదు. ఇన్ఫోసిస్, నెస్లే, మరియు హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్లు నష్టాలను చవిచూశాయి, ఇది రంగ-నిర్దిష్ట సవాళ్లను లేదా ఇటీవలి ర్యాలీల తర్వాత లాభాల స్వీకరణను సూచిస్తుంది. అయినప్పటికీ, ఇతర బలమైన షేర్లలో గట్టి కొనుగోళ్లు మరియు సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో మార్కెట్ తన ఊర్ధ్వ గతిని కొనసాగించింది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కొనసాగుతున్నందున, ఆర్థిక వృద్ధిని మరింత పెంచే విధాన ప్రకటనలపై మార్కెట్ పాల్గొనేవారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ మరియు దేశీయ ఆర్థిక సూచికలు సహాయకరంగా ఉంటే, ప్రస్తుత బుల్లిష్ సెంటిమెంట్ కొనసాగవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మార్కెట్ భవిష్యత్తు దిశను తెలుసుకోవడానికి ఇన్వెస్టర్లు ఈ సమావేశ ఫలితాలను దగ్గరగా పరిశీలిస్తారు.

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తమ స్థోమతకు తగినట్లుగా ఎంతో కొంత బంగారం కొనుగోలు చేస్తుంటారు. దీంతో ఏడాది పొడవునా బంగారానికి గిరాకీ ఉంటుంది. ఇటీవలి కాలంలో పసిడిని ఒక పెట్టుబడి సాధనంగా చూస్తున్నారు. బంగారంలో ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభాలు వస్తాయని, అత్యవసర సమయంలో ఆదుకుంటుందని ఎక్కువ మంది దీనిని ఎంచుకుంటున్నారు. దీంతో భారత్‌లో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగుతుందని, పసిడి ధరలు మరింత పెరుగుతాయని ఓ నివేదిక తెలిపింది. 2025 చివరి నాటికి 10 గ్రాముల బంగారం రేటు రూ. 99,500 నుంచి రూ.110,000 మధ్య కదలాడుతుందని ఐసీఐసీఐ బ్యాంక్ ఎకనామిక్ రీసర్చ్ గ్రూప్ తెలిపింది. అదే 2026 మొదటి అర్ధ భాగం ముగిసే నాటికి తులం బంగారం రేటు రూ.1,25,000 స్థాయికి చేరుతుందని అంచనా వేస్తింది. 'మన అంచనాల కంటే డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చాలా తక్కువ స్థాయిలో ట్రేడవుతోంది. ఈ ఏడాది చివరి నాటికి రూపాయి విలువ రూ.87-89 మధ్య ఉంటుంది. గ్లోబల్ గోల్డ్ ధరలు ఈ 2025లో ఇప్పటి వరకు 33 శాతం మేర పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ క్షీణతపై ఆందోళనలు బంగారం ధరలు పెరిగేందుకు దోహదపడ్డాయి. 2025 చివరి నాటికి అంతర్జాతీయ బులియన్ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 3400- 3600 డాలర్ల మధ్య ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అది 2026 ఫస్ట్ హాఫ్ నాటికి 3600 నుంచి 3800 ఔన్స్ ధరకు చేరుకోవచ్చు. ' అని ఐసీఐసీఐ బ్యాంక్ ఎకానమిక్ రీసర్చ్ గ్రూప్ అంచనా వేసింది. ఒక వేళ ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగితే బంగారం



ధరలు మరింత పెరగవచ్చని తెలిపింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధ అనిశ్చితుల మధ్య బంగారం కొనుగోళ్లు తగ్గినప్పటికీ, బంగారం ర్యాలీ తదుపరి దశ అమెరికా పరిణామాలపై ఆధారపడి ఉంటుందని నివేదిక తెలిపింది. వీటిలో 2025-26లో ఫెడ్ రేటు తగ్గింపుల అంచనా వేసిన 125 బేసిస్ పాయింట్లు, యూఎస్ డాలర్ నుంచి కేంద్ర బ్యాంకులు, పెట్టుబడిదారుల్లో కొనసాగుతున్న వైవిధ్యీకరణ వంటివి ఉన్నాయని పేర్కొంది. ఇక దేశీయ మార్కెట్ విషయానికి వస్తే రుపాయి విలువ తగ్గడం, బంగారంలో పెట్టుబడులకు డిమాండ్ పెరగడం అనేది పసిడి ధరలు మరింత పెరిగేందుకు కారణమవుతున్నట్లుగా తెలిపింది. జూలై 2025లో భారతీయ దిగుమతులు 18 బిలియన్ డాలర్ల నుంచి 4 బిలియన్ డాలర్లకు పెరిగాయి. పండుగల సీజన్‌లో దేశీయ డిమాండ్‌ను ఇది సూచిస్తోందని తెలిపింది.

# స్విగ్గీ ప్లాట్‌ఫాం ఫీ పెంపు

దేశీయ దిగ్గజ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు తమ యూజర్లకు ఊహించని షాకులిస్తున్నాయి. జొమాటో ప్లాట్ ఫాం ఫీజు పెంచిన మరుసటి రోజునే స్విగ్గీ సైతం పెంపు ప్రకటన చేసింది. ఫుడ్ డెలివరీ బిజినెస్ ప్లాట్ ఫాం ఫీ పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. అంతేకాదు గడిచిన 15 రోజుల్లోనే రెండోసారి ఈ ప్లాట్ ఫామ్ ఫీజు పెంచడం ఆన్‌లైన్ ఫుడ్ లవర్స్‌కి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. ప్రస్తుతం స్విగ్గీలో ప్లాట్ ఫాం ఫీజును రూ.15కు పెంచింది. అయితే ఎంపిక చేసిన మార్కెట్లకే ఈ పెంపు వర్తిస్తుందని తెలిపి స్వల్ప ఊరట కల్పించింది. ఆగస్టు 14, 2025 రోజునే ప్లాట్ ఫాం ఫీ రూ.12 నుంచి రూ.14కు పెంచిన సంగతి తెలిసిందే. పక్షం రోజుల్లోనే మరో రూ.1 పెంచడం గమనార్హం. ఫుడ్ డెలివరీ ఆర్డర్లపై స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్స్ ఈ ఛార్జీలను విధిస్తున్నాయి. ప్రస్తుతం స్విగ్గీలో ఈ ఫీజు 15కు చేరింది. అయితే, ఇందులోనే వస్తు సేవల పన్ను జీఎస్టీ సైతం కలిసి ఉంటుంది. స్విగ్గీ ప్రత్యర్థి




సంస్థ అయిన జొమాటో సెప్టెంబర్ 2వ తేదీ మంగళవారం నుంచే ప్లాట్ ఫాం ఫీజును రూ.10 నుంచి రూ.12కు పెంచింది. ఈ పండుగల సీజన్‌లో డిమాండ్ ఉంటుందన్న అంచనాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇందులో జీఎస్టీ ఉండదని తెలిపింది. అంటే పన్నులు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. దిగ్గజ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తొలిసారి 2023, ఏప్రిల్ నెలలో ప్లాట్ ఫాం ఫీజు రూ.2 అమలులోకి తెచ్చింది. దానిని క్రమంగా రూ.12కు పెంచుతూ వచ్చింది. జొమాటో సైతం ఇదే విధానాన్ని అవలంభించింది. చివరి సారిగా జొమాటో 2024, అక్టోబర్‌లో మార్చింది. దాదాపు ఏడాది తర్వాత మళ్లీ ప్లాట్ ఫాం ఫీజులను జొమాటో సవరించింది. అయితే, స్విగ్గీ మాత్రం 15 రోజుల్లోనే మార్చడం గమనార్హం. ఈ అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్స్‌లో సగటు ఆర్డర్ విలువ రూ.500-600 మధ్య ఉంటోంది. దీంతో పోలిస్తే ఈ ప్లాట్ ఫాం ఫీజు అనేది చాలా తక్కువగా విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, తాజా పెంపుపై స్విగ్గీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో కంపెనీ నెట్ లాస్ రూ.1197 కోట్లకు చేరింది. క్విక్ కామర్స్ బిజినెస్ ఇన్‌స్టా మార్ట్‌లో భారీగా పెట్టుబడులు పెట్టిన క్రమంలో కంపెనీ నష్టం రెండింతలైనట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ప్లాట్ ఫామ్ ఫీ పెంచినట్లు సమాచారం.

# సెంచరీతో కదం తొక్కిన రుతురాజ్ గైక్వాడ్

## స్పోర్ట్స్

వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ జాతీయ సెలక్టర్లకు సవాలు విసిరాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ 2లో వెస్ట్‌జోన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న రుతురాజ్.. అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. శ్రేయస్ అయ్యర్, యశస్వి జైశ్వాల్ వంటి స్టార్ ప్లేయర్లు విఫలమైన చోట రుతురాజ్ సత్తాచాటాడు. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడిన తమ జట్టును రుతురాజ్ తన ఒంటరి పోరాటంతో ఆదుకున్నాడు. ఈ క్రమంలో సీఎస్‌కే కెప్టెన్ 131 బంతుల్లో 13 ఫోర్లతో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఈ మహారాష్ట్ర ఆటగాడు 157 బంతుల్లో 120 పరుగులతో తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. 58 ఓవర్లు ముగిసే సరికి వెస్ట్ జోన్ 5 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. క్రీజులో రుతుతో పాటు తనీష్ కొటియన్(26) ఉన్నాడు.

**గైక్వాడ్ టెస్టుల్లో ఎంట్రీ ఇస్తాడా?**

టీమిండియా తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేసిన



రుతురాజ్ గైక్వాడ్ .. టెస్టు డెబ్యూ కోసం ఎదురు చూస్తున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి ట్రాక్ రికార్డు ఉన్నప్పటికి గైక్వాడ్‌కు ఒక్కసారి కూడా భారత టెస్టు జట్టులో చోటు దక్కలేదు. ఇప్పటిలో గైక్వాడ్ టెస్టుల్లో ఆడే సూచనలు కన్పించడం లేదు. ఎందుకంటే ఓపెనర్లగా కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్ తమ స్థానాలను సుస్థిరం చేసుకోగా.. మూడు, నాలుగు స్థానాలు ప్రస్తుతానికి ఖాళీ లేవు. మూడో స్థానంలో సాయిసుదర్శన్ వస్తుండగా.. నాలుగో ప్లేస్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సాయిసుదర్శన్, కరుణ్ నాయర్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. ఒకవేళ ఆ స్థానాన్ని మరో ఆటగాడికి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తే రుతురాజ్‌కు భారత టెస్టు జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులు బట్టి సెలక్టర్లు ఎటువంటి అనుహ్య నిర్ణయాలు తీసుకోపోవచ్చు. కాగా వెస్టిండీస్-భారత్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ అక్టోబర్ 2 నుంచి ప్రారంభం కానుంది.

# మూడు ఫార్మాట్లకూ వీడ్కోలు పలికిన వెటరన్ స్పిన్నర్

భారత వెటరన్ స్పిన్నర్ అమిత్ మిశ్రా క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఒకానొక దశలో తన స్పిన్ మ్యాజిక్‌తో టీమిండియా ప్రధాన అస్త్రంగా మారిన మిశ్రా అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్టు వెల్లడించాడు. 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు మంగళం పాడుతున్నట్టు గురువారం ప్రకటించాడీ స్పిన్ దిగ్గజం. అయితే.. ఇండియన్ ప్రీమియర్ లీగ్, దేశవాళీ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని 42 ఏళ్ల మిశ్రా తెలిపాడు. 'అంతర్జాతీయ క్రికెట్‌లో 25 ఏళ్ల అనుభవం కలిగిన నేను ఈరోజుతో వీడ్కోలు పలకుతున్నాను. నా మొదటి ప్రేమ, తొలి గురువు, నాకెంతో సంతోషాన్నిచ్చే ఆటకు రిటైర్మెంట్ చెబుతున్నాను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో భావోద్వేగాలు, గర్వపడిన క్షణాలు, బాధపడిన సందర్భాలు, నేర్చుకున్న విషయాలు చాలానే ఉన్నాయి. నాకు అవకాశం కల్పించినందుకు బీసీసీఐకి, హర్యానా క్రికెట్‌కు ధన్యవాదాలు. నాకు ప్రతి అడుగులో ఎంతగానో సహకరించిన కోచ్‌లు, సహాయక సిబ్బంది.. మరీ ముఖ్యంగా అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని మిశ్రా పేర్కొన్నాడు. దేశవాళీలో అద్భుత ప్రదర్శనతో సెలెక్టర్ల దృష్టిలో పడిన మిశ్రా 2003లో తొలి వన్డే ఆడాడు. అయితే.. .. 2017లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఆ త ర్వాత నుంచి అవకాశాల కోసం ఎదురుచూసినా సెలెక్టర్ల నుంచి పిలుపు రాలేదు.



దాంతో.. ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో కనిపిస్తున్న మిశ్రా ఇక రిటైర్మెంట్ సమయం వచ్చేసిందని భావించాడు. సినీయర్లు అశ్విన్, ఛతేశ్వర్ పూజారాలు అన్ని ఫార్మట్ల నుంచి తప్పుకున్నందున తాను కూడా అల్విదా చెప్పాలని నిర్ణయించుకున్నాడు. భారత జట్టు తరఫున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20లు ఆడాడీ లెగ్ స్పిన్నర్. మూడు ఫార్మాట్లలో కలిపి 156 వికెట్లు పడగొట్టాడు. 2008లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన మిశ్రా తొలి మ్యాచ్‌లోపే 5 వికెట్లతో మెరిశాడు.

**ఒకటి కాదు మూడు హ్యాట్రిక్స్**

ఐపీఎల్ విషయానికొస్తే.. ఈ మెగా టోర్నీ ప్రధాన స్పిన్నర్లలో మిశ్రా ఒకడు. ఏకంగా మూడు హ్యాట్రిక్స్‌తో చరిత్ర సృష్టించాడు. ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరఫున 2008లో, దక్కన్ ఛార్జర్స్ ప్లేయర్‌గా 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడిగా 2013లో హ్యాట్రిక్ తీశాడు మిశ్రా. మిస్టరీ బౌలర్‌గా ముద్ర పడిన అతడు162 మ్యాచుల్లో 174 వికెట్లు తీసి అరదహో అనిపించాడు. 17వ సీజన్‌లో ఈ మిస్టరీ స్పిన్నర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు

### రెండోసారి ఆసియా కప్ బరిలో.. వసీం సారథిగా యూఏఈ స్క్వాడ్..!




ఆసియా కప్ కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బోర్డు పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. ముహమ్మద్ వసీం సారథిగా 17 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ముక్కోణపు సిరీస్‌కు తీసుకున్న క్రికెటర్లలో చాలామందికి మెగా టోర్నీ బెర్తు దక్కింది. అలానే సీనియర్లు మతిఉల్లాహ్ ఖాన్, లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ సిమర్జిత్ సింగ్‌లు స్క్వాడ్‌లో చోటు సంపాదించారు. వికెట్ కీపర్ ఆర్యన్ష్ శర్మకు బ్యాకప్‌గా రాహుల్ చోప్రాను తీసుకున్నారు సెలెక్టర్లు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ మొదలవ్వనుంది. సొంత గడ్డపై జరుగుతున్న ఈ మెగా టోర్నీలో ఆతిథ్య జట్టు గ్రూప్ ఏ లో ఉంది. లీగ్ దశ తొలిపోరులో భాగంగా సెప్టెంబర్ 10న భారత జట్టుతో ముహమ్మద్ వసీం సేన తలపడనుంది. సెప్టెంబర్ 15న ఒమన్‌ను, సెప్టెంబర్ 19న పాకిస్థాన్‌ను యూఈఏ ఢీకొట్టనుంది. ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్‌కు షాకిచ్చి పొట్టి సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న వసీం బృందం స్వదేశంలో సంచలన విజయాలతో చెలరేగాలనే కసితో ఉంది. విధ్వంసక హిట్టర్ అయిన కెప్టెన్ వసీం, టాపార్డర్ రాణిస్తే ఈ పసికూన సూపర్ 4 కు చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు అంటున్నారు విశ్లేషకులు.

యూఏఈ స్క్వాడ్ : ముహమ్మద్ వసీం(కెప్టెన్), అలీసాన్ షరాఫు, ఆర్యన్ష్ శర్మ(వికెట్ కీపర్), అసిఫ్ ఖాన్, ధ్రువ్ పరాషర్, ఎథాన్ డిసౌజా, హైదర్ అలీ, హర్షిత్ కౌశిక్, జునైద్ సిద్దిఖీ, మతిఉల్లాహ్ ఖాన్, ముహమ్మద్ ఫారూఖ్, ముహమ్మద్ జవదుల్లా, ముహమ్మద్ జొహైబ్, రాహుల్ చోప్రా (వికెట్ కపర్), రొషిద్ ఖాన్, సిమర్జిత్ సింగ్, సఘిర్ ఖాన్.






# అఖండ-2 మూవీ రిలీజ్ డేట్.. ఆ రోజైనా వచ్చేనా?

బాలకృష్ణ- బోయపాటి కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'అఖండ'. 2021 డిసెంబరులో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్‌గా అఖండ-2ను తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది జూన్ 10న బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా టీజర్ కూడా రిలీజ్ చేశారు. అయితే ఈ నెలలోనే థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడింది. పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ ?సినిమా కోసం అఖండ-2ను వాయిదా వేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాలయ్య సినిమా ఇంకెప్పుడా అని ఆడియన్స్ ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఉంటుందా లేదా అంతకుముందే డిసెంబర్‌లోనే రానుందా అని ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు తెగ కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. అఖండ-2 విడుదల తేదీని ఇప్పటివరకు మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. తాజాగా నందమూరి బాలకృష్ణ ఈ మూవీ రిలీజ్ డేట్‌పై హింట్ ఇచ్చేశారు. డిసెంబర్ తొలివారంలోనే అఖండ-2 రానుందని చెప్పేశారు. అయితే విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఈ లెక్కన డిసెంబర్ 5న శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ కావొచ్చని టాలీవుడ్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఆ రోజైనా రిలీజవుతుందా? లేదంటే సంక్రాంతికి పోస్ట్‌పోన్ అవుతుందా? అనే విషయంపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# గుడ్ న్యూస్ చెప్పిన కీర్తి సురేష్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకుంది. అయినప్పటికీ ఇండస్ట్రీకి దూరం అవకుండా.. వరుస చిత్రాల్లో నటిస్తోంది. కానీ గత కొద్ది కాలంగా విజయాన్ని అందుకోలేకపోతుంది. ఇక ఇటీవల కీర్తి ఉప్పుకప్పురంబు, రివాల్వర్ రీటా చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ రెండు బాక్సాఫీసు వద్ద హిట్ సాధించలేకపోయాయి. ఇక 2023 నుంచి హిట్ కోసం తాపత్రయపడుతున్న కీర్తి సురేష్‌కు నిరాశనే మిగులుతోంది. పెళ్లైనప్పటి నుంచి అమ్మడుకి లక్ పెద్దగా కలిసిరావడం లేదు. అయినా హిట్, ఫ్లాప్ అని ఆలోచించకుండా వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తోంది. తాజాగా, కీర్తి సురేష్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ గుడ్ న్యూస్ ప్రకటించింది. తాను చేస్తున్న సినిమాకు సంబంధించిన విషయాలను వెల్లడించింది. ఇందులో కోలీవుడ్ కీర్తి సురేష్, సంచలన దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రవీణ్ విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రొడక్షన్-9' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని డ్రమ్‌స్టిక్ ప్రొడక్షన్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే త్వరలోనే షూటింగ్ కూడా స్టార్ట్ కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "మేము ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ప్రొడక్షన్-9 ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది" అనే క్యాప్షన్ జత చేసింది. అలాగే మూవీ టీమ్‌తో తీసుకున్న ఫొటోలను షేర్ చేసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు సూపర్ ఎగ్జైటెడ్.. అంటూ కంగ్రాట్స్ చెబుతున్నారు.



# ఈ యూనిఫాం వేసుకున్న ప్రతీ ఒక్కడికి అందరూ ఫ్యామిలీనే రా..

## సస్పెన్స్‌గా అథర్వ మురళి టన్నెల్ ట్రైలర్

గద్దల కొండ గణేశ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కోలీవుడ్ యాక్టర్ అథర్వ మురళి  తెలుగులో సినిమాలో మెరిసిన ఈ టాలెంటెడ్ యాక్టర్ టెన్నెల్ సినిమా కోసం ఖాకీ చొక్కా వేసుకున్నాడు. ఈ సారి యాక్షన్ ప్యాక్‌డ్ థ్రిల్లింగ్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రవీంద్ర మాధవ దర్శకత్వంలో అథర్వ మురళి నటించిన తమిళ చిత్రం తెలుగులో టన్నెల్ పేరుతో విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ మూవీని తెలుగులో సెప్టెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. పోలీసుల బృందం సైరన్ల మోతతో టన్నెల్‌లోకి ప్రవేశించగా.. ఓ వ్యక్తి వారికి ఎదురుగా వస్తాడు. ఎవడ్రా నువ్వు అని పోలీసులు అడిగితే ఆ వ్యక్తి పిస్తోల్‌తో ఫైరింగ్ చేసే సన్నివేశాలతో షురూ అయింది ట్రైలర్. అనుమానాస్పద హత్యలు, వాటిని అథర్వ మురళి అండ్ పోలీసుల టీం ఎలా చేధించారనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. ఈ యూనిఫాం వేసుకున్న ప్రతీ ఒక్కడికి అందరు ఫ్యామిలీనే రా అంటూ అథర్వ మురళి చెప్తున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. క్రూరమైన హత్యల వెనుకున్న సైకోను పట్టుకునే పోలీసాఫీసర్‌గా అథర్వ మురళి కనిపించనున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ఇంతకీ అతడు ఆ సైకోను పట్టుకున్నాడా..? లేదా..? అనే సస్పెన్స్ ఎలిమెంట్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ చిత్రంలో అశ్విన్ కాకుమాను విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీని తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఏ రాజు నాయక్ విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కొణిదెల హీరోయిన్‌గా నటిస్తోంది

# నెట్‌ఫ్లిక్స్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కొత్త వెబ్ సిరీస్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్ ఈ సిరీస్‌కు రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహిస్తుండగా.. సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాలా హసన్, సుభాష్ సెల్వం, వివియా సంత, ధీరజ్, మరియు హేమ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ నిర్మిస్తుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 2, 2025 నుంచి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సిరీస్ ఒక గేమ్ డెవలపర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. శ్రద్ధా శ్రీనాథ్ పోషించిన ఈ పాత్ర తనపై జరిగిన ఒక సామూహిక దాడి వెనుక ఉన్నవారిని కనిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను, రహస్యాలను ఈ థ్రిల్లర్ సిరీస్ చూపిస్తుంది. ఈ సిరీస్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, మనం నివసించే డిజిటల్ ప్రపంచం, రహస్యాలు, మరియు మారుతున్న సంబంధాలను కూడా ప్రతిబింబిస్తుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com